తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

సంపుటి:02 సంచిక :230 హైదరాబాద్: సంపాదకులు : గున్నాల అనిల్ రెడ్డి 03 మంగళవారం డిసెంబర్ 2024 పేజీలు : 12 వెల:రూ.5/-

Published from : Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, and Bhadradri Kothagudem, , Vijayawada, Vishakapatnam, Kurnool, Anantapur



## ఆప్‌లో చేరిన ప్రముఖ ఎడ్యుకేటర్

# అవధ్ ఓఝా

**న్యూఢిల్లీ, నవంబర్ 2 తెలుగు వెలుగు:**

ప్రముఖ ఎడ్యుకేటర్ అవధ్ ఓఝా ఆమ్ ఆద్మీ పార్టీలో చేరారు. పార్టీ కన్వీనర్ అర్వింద్ కేజ్రీవాల్, సీనియర్ నాయకుడు మనీష్ సిసోడియా సమక్షంలో ఓఝా ఆప్ తీర్థం పుచ్చుకున్నారు. అర్వింద్ కేజ్రీవాల్ ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఓఝా మీడియాతో మాట్లాడుతూ.. విద్య అనేది కుటుంబానికి, సమాజానికి, దేశానికి ఆత్మ లాంటి మాధ్యమమని అన్నారు. రాజకీయాల్లో చేరి విద్యాభివృద్ధికి కృషి చేసేందుకు తనకు అవకాశం కల్పించిన అర్వింద్ కేజ్రీవాల్‌కు, మనీష్ సిసోడియాకు అవధ్ ఓఝా కృతజ్ఞతలు తెలిపారు. 'ఇవాళ నేను రాజకీయాల్లో అడుగుపెడుతున్న సందర్భంగా మీతో ఒక విషయం స్పష్టం చేయదల్చుకున్నాను. నేను రాజకీయాలు, ఎడ్యుకేషన్‌లో ఏదో ఒకటి మాత్రమే ఎంచుకోవాల్సి వస్తే కచ్చితంగా ఎడ్యుకేషన్‌నే ఎంచుకుంటాను' అని ఓఝా చెప్పారు. రాజకీయాల్లో చేరడం ద్వారా విద్యాభివృద్ధికి కృషి చేయాలని తాను ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నానని ఓఝా తెలిపారు.ఓఝా యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలు రాసే అభ్యర్థులకు శిక్షణ ఇస్తుంటారు. ఆయన దగ్గర శిక్షణ తీసుకున్న ఎంతో మంది ఉద్యోగార్థులు పెద్దపెద్ద ఉద్యోగాల్లో ఉన్నారు.

## దిగ్విజయంగా సాగుతున్న

# గృహజ్యోతి పథకం



- తెలంగాణ సమాజమే మా కుటుంబం
- పది నెలల్లోనే అద్భుతాలు జరుగుతాయా?
- ప్రభుత్వంపై విషప్రచారాన్ని తిప్పికొట్టండి
- మా తలరాతలు మార్చిన ప్రజాప్రభుత్వం
- మీరే ఈ ప్రభుత్వాన్ని కాపాడుకోవాలి!
- తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి
- ఆరోగ్య ఉత్సవాలకు శ్రీకారం
- అంబులెన్సులు ప్రారంభించిన సీఎం
- సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్‌గా ఇందిరమ్మ పాలన
- ప్రజాప్రభుత్వం సంకల్పం సత్ఫలితాలిస్తోంది
- హైదరాబాద్ లో 10 లక్షలకు పైగా కుటుంబాలకు లబ్ది

**హైదరాబాద్,డిసెంబర్8తెలుగు వెలుగు:**

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి పది నెలలే అవుతోందని, ఈ పది నెలల్లోనే అద్భుతాలు జరుగుతాయా? అయినా ఈ కాలంలో మనం చేయాల్సింది చేశామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై జరుగుతోన్న అసత్య ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. మీరు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మీదే అన్నారు. ఈ ప్రభుత్వం కష్టం మీద వచ్చిందని చెప్పడం లేదని, కానీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయించడం ద్వారా మా తలరాతను మార్చి పెద్ద బాధ్యతలు ఇచ్చారని, కాబట్టి విషప్రచారాన్ని కూడా తిప్పికొట్టే బాధ్యత మీదే అన్నారు. నల్లచట్టాలు తెచ్చిన మోదీ, వరి వేస్తే ఉరి అన్న కేసీఆర్ ఇప్పుడు రైతుల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ఆరోగ్య ఉత్సవాలు నిర్వహించారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ మార్గ్‌లో గల హెచ్ఎండీఏ మైదానంలో

ఈ ఉత్సవాలు నిర్వహించారు.

వివరాలు 2లో

- గృహజ్యోతి పథకంపై సీఎం రేవంత్ ట్వీట్

### లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా

### అన్ని పార్టీల లోక్‌సభాపక్ష

## నేతలతో భేటీ



**న్యూఢిల్లీ, నవంబర్ 2 తెలుగు వెలుగు:**

లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అన్ని పార్టీల లోక్‌సభాపక్ష నేతలతో సమావేశమయ్యారు. పార్లమెంట్‌లోని లోక్‌సభ స్పీకర్ ఛాంబర్ సమావేశం జరుగుతోంది. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభమై ఐదు రోజులవుతున్నా ఇప్పటి వరకు ఎలాంటి సభాకార్యకలాపాలు జరగకపోవడంతో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వివిధ అంశాలపై చర్చకు ప్రతిపక్షాలు పట్టుబట్టడం,

వివరాలు 2లో

# హైదరాబాద్‌ను కాపాడాలనే హైడ్రా

## హైడ్రాకు తూట్లు పొడిచే ప్రయత్నాలు

### బీఆర్ఎస్ సినిమాకు శుభం కార్డు పడింది

### సమగ్ర సర్వేను అటకెక్కించిన బీఆర్ఎస్

### తెలంగాణ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ విమర్శలు



**హైదరాబాద్,డిసెంబర్8తెలుగు వెలుగు:**

హైదరాబాద్‌ను కాపాడాలనే ఉద్దేశంతోనే హైడ్రాను తీసుకువచ్చామని తెలంగాణ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు.దీనికి కూడా తూట్లు పొడిచేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు.

వివరాలు 2లో

# మహిళలు ఏమైనా కుందేళ్లా?

### పిల్లల్ని కంటే ఉద్యోగాలు దొరికే పరిస్థితి కూడా లేదు

### మోహన్ భగవత్ వ్యాఖ్యలపై రేణుకా చౌదరి ఆగ్రహం



**హైదరాబాద్,డిసెంబర్8తెలుగు వెలుగు:**

వరుసగా పిల్లలను కనడానికి మహిళలు ఏమైనా కుందేళ్లా? అని కాంగ్రెస్ సీనియర్ నేత రేణుకా చౌదరి మండిపడ్డారు.

వివరాలు 2లో

## కేసీఆర్ ఒక మొక్క కాదు..

# వేగుచుక్క : కవిత

**హైదరాబాద్, నవంబర్ 2 తెలుగు వెలుగు:**



తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మొక్క అని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించడం హాస్యాస్పదంగా ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. కేసీఆర్ మొక్క కాదు పీకేయడానికి కేసీఆర్ ఒక వేగుచుక్క అని కొనియాడారు. రేవంత్ రెడ్డి గురువులకే చుక్కలు చూపించి తెలంగాణ సాధించిన శక్తి కేసీఆర్ అని కవిత ప్రశంసించారు. ఎమ్మెల్సీ కవిత నివాసంలో కోరుట్ల నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది.

వివరాలు 2లో

# మాట మార్చడంలో సీఎం రేవంత్‌రెడ్డి పీహెచ్‌డీ

### ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒకలా.. ఇప్పుడు ఒకలా రేవంత్

### రెండు నాల్కల ఆణిముత్యాల విడుదల

### రైతుబంధు ఇస్తామని ఎగ్గొట్టాడు :

### మాజీ మంత్రి హరీశ్‌రావు



**హైదరాబాద్, నవంబర్ 2 తెలుగు వెలుగు:**

పూటకో మాట మాట్లాడడం.. మాట మార్చడంలో సీఎం రేవంత్ రెడ్డి పీహెచ్‌డీ పూర్తి చేశారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సెటైర్లు వేశారు.


వివరాలు 2లో

# మహారాష్ట్ర బీజేపీ ఎల్పీ పరిశీలకుల నియామకం

### పరిశీలకులుగా నిర్మలా సీతారామన్, విజయ్ రూపానీ

### నూతన ప్రభుత్వ ఏర్పాటును పర్యవేక్షించనున్న ఇరువురు

### సీఎంగా ఫడ్నవీస్ దాదాపుగా ఖరారు!



**న్యూఢిల్లీ, నవంబర్ 2తెలుగు వెలుగు:**

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అధికార మహాయుతి కూటమి భారీ విజయం సాధించినప్పటికీ, సీఎం పదవి ఎవరు చేపట్టాలన్న అంశం కారణంగా ప్రభుత్వ ఏర్పాటు ఆలస్యమైంది.

వివరాలు 2లో

తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

# సంపాదకీయం

## తెలంగాణ రాజకీయ చరిత్రపై చెరగని సంతకం

తెలంగాణ తొలి దశ ఉద్యమ సారథి.. రెండు సార్లు ముఖ్యమంత్రి పదవి.. సుదీర్ఘ కాలం పాటు గవర్నర్ బాధ్యతలు.. చిన్న వయసులోనే మంత్రి హోదా... ఆయనే డాక్టర్ మర్రి చెన్నారెడ్డి. ఆంధ్రప్రదేశ్ రాజకీయాలపై చెన్నారెడ్డి వేసిన ముద్ర చాలా ప్రభావవంతమైనది. రాజకీయ దురంధరుడిగా.. పాలనాదక్షుడుగా ఆయన నడిచిన బాట అనితర సాధ్యం. తెలంగాణ రాష్ట్ర సాధనకు కారణభూతుడు కూడా ఆయనే. 1969 ఉద్యమాన్ని పతాక స్థాయికి చేర్చి.. మలిదశ ఉద్యమానికి మార్గం సుగమం చేశారు డాక్టర్ చెన్నారెడ్డి. 1971 లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణ ప్రజా సమితి (టీపీఎస్) అఖండ విజయం సాధించినప్పటికీ, సీపీఐ నేత ఎస్ఏ డాంగే సలహాతో ఇందిరాగాంధీ రాష్ట్ర ఏర్పాటుకు నిరాకరించారని చెబుతారు. కొన్ని రక్షణలను హామీగా పొందడంతో సరిపెట్టుకొని, చెన్నారెడ్డి టీపీఎస్‌ను కాంగ్రెస్‌లో విలీనం చేశారు. చెన్నారెడ్డి, 'తెలంగాణ అభిమాని, నిర్ద్వంద్వంగా తెలంగాణవాది.' చెన్నారెడ్డి మాటలు ఎంతో ప్రేరణాత్మకంగా, ఆసక్తికరంగా, ఉల్లాసంగా ఉండేవని ఆయనను కలిసిన వారు..ఆయన గురించి తెలిసిన వారు చెబుతారు. రాజకీయాలలో ఎదుగుతున్న, ఎదగాలనుకున్న యువ నాయకులకు చెన్నారెడ్డి జీవితం గొప్ప పాఠ్యగ్రంథం. ఆయనకు వున్న రాజకీయ పరిజ్ఞానం, నేతృత్వ లక్షణాలు, సంక్షోభ నిర్వహణలో నైపుణ్యత, క్లిష్టమైన రాజకీయ పరిస్థితుల్లో వ్యూహాత్మకంగా వ్యవహరించే తీరు ఇతరులలో అరుదుగా కనిపిస్తుంది. 1950లో ప్రొవిజనల్ పార్లమెంట్‌కు నామినేట్ కావడం, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ విప్‌గా నియమితులవడం కాక ముందు, చెన్నారెడ్డి మూడు సంవత్సరాలు వైద్యవృత్తిలో వున్నారు. చిన్ననాటి నుంచి డాక్టర్ కావాలని కలగన్న చెన్నారెడ్డి తన 22వ ఏట ఎంబీబీఎస్ పట్టా తీసుకోవడం ద్వారా ఆయన కల నెరవేర్చుకున్నారు. ఆ తర్వాత వరంగల్ గాంధీ ఆస్పత్రిలో ప్రభుత్వ డాక్టర్ గా నియమితులయ్యారు. ఉద్యోగంలో చేరిన రెండు నెలల్లోనే రాజీనామా చేసి హైదరాబాద్ లో సొంతంగా రెండు హాస్పిటళ్లు ఏర్పాటు చేసి వైద్యం చేయడం మొదలుపెట్టారు. రెండేండ్ల తర్వాత ఆ రెండు హాస్పిటళ్లను మూసివేసి, తన జీవితాన్ని దేశ రాజకీయాలకు అంకితం చేశారు. 30 సంవత్సరాలు పీసీసీ వర్కింగ్ కమిటీ సభ్యునిగా ఉన్నారు. పార్లమెంటులో హైదరాబాద్ లోని విషమ పరిస్థితులను గురించి చెన్నారెడ్డి చేసిన ప్రసంగాలు నెహ్రూ, రాజాజీ వంటి వారిని ఆకర్షించాయి. దీంతో చెన్నారెడ్డి కాంగ్రెస్ పార్టీ విప్ గా ఎన్నికయ్యారు. 1952లో, హైదరాబాద్ రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికై, బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వంలో మంత్రిగా పనిచేశారు. 1967 సాధారణ ఎన్నికల తరువాత, ఇందిరాగాంధీ కేంద్ర కేబినెట్‌లో చేరమని సూచించినప్పటికీ, ముఖ్యమంత్రిగా కొనసాగడానికే మొగ్గుచూపిన బ్రహ్మానందరెడ్డి తనకు బదులుగా చెన్నారెడ్డి పేరును ప్రతిపాదించారు.

ముల్కీ ఉద్యమాన్ని నడిపేందుకు 'తెలంగాణ ప్రజా సమితి' (టీపీఎస్)ను స్థాపించిన ఏ.మదన్‌మోహన్, తన అధ్యక్ష స్థానాన్ని చెన్నారెడ్డికి అప్పగించారు. ఇది చెన్నారెడ్డి నేతృత్వ సామర్థ్యాలను, నాయకత్వ పటిమను ప్రజలు తెలుసుకోవడానికి, తరువాత జరిగిన 1971 లోక్‌సభ, 1978 అసెంబ్లీ, 1980 లోక్‌సభ, 1989 లోక్‌సభ అసెంబ్లీ ఎన్నికలలో 'భారీ విజయాలు' సాధించడానికి మార్గం సుగమం చేసింది. ఈ విజయాల వల్ల చెన్నారెడ్డి 'అద్భుతమైన నాయకత్వ నైపుణ్యం' ఉన్న వ్యక్తిగా నిరూపితమయ్యారు. ఎన్టీఆర్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కోటి

సంతకాల సేకరణ, జైలు భరో కార్యక్రమం అద్భుతంగా ఆయన నిర్వహించడంతో రాష్ట్ర కాంగ్రెస్‌ను ఉత్తేజపరిచాయి. 1989 అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ 294 సీట్లలో 181 సీట్లు గెలుచుకుంది. డాక్టర్ చెన్నారెడ్డి రెండవ సారి ముఖ్యమంత్రి అయ్యారు. డాక్టర్ మర్రి చెన్నారెడ్డి వంటి వ్యక్తులు రాజకీయాల్లోకి రావడం తెలంగాణ ప్రజల భాగ్యం. తెలంగాణ ఉద్యమానికి

ఆయన దిశానిర్దేశర, నాయకత్వ నైపుణ్యం, ప్రజలతో సన్నిహితంగా మమేకం కావడం వంటి ప్రత్యేకతలు ఆయనను అసాధారణ నేతగా నిలిపాయి. రాజకీయ చతురతతోనూ, ప్రగతిశీల ఆలోచనలతోనూ, అత్యున్నత ప్రజాసేవా దృక్పథంతోనూ ఆయన తన సేవలు అందించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన పాత్ర అపూర్వం, అపురూపం. దీనిపై రెండో మాట లేదు. వర్తమాన తెలంగాణ విజయగాథలో చెన్నారెడ్డి స్ఫూర్తి ప్రతిబింబిస్తున్నది. ఆయన విలువలు, ఆలోచనల నుంచి మనం ఎన్నో, ఎన్నెన్నో పాఠాలు నేర్చుకోవాలి. మర్రి చెన్నారెడ్డి లేకుండా తెలంగాణ ఉండేది కాదు. అందుకే ఆయన చిర స్మరణీయులు. తెలంగాణ రాజకీయ చరిత్రలో చెరగని సంతకం. (డిసెంబర్ 2- మర్రి చెన్నారెడ్డి వర్ధంతి)

## దిగ్విజయంగా సాగుతున్న గృహజ్యోతి పథకం

మొదటిపేజీ తరువాయి

భాగంగా ఆరోగ్య ఉత్సవాలు నిర్వహించారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ మార్గ్‌లో గల హెచ్‌ఎండీఏ మైదానంలో ఈ ఉత్సవాలు నిర్వహించారు. ప్రజాపాలన వేడుకల్లో భాగంగా 213 అంబులెన్స్‌లను ప్రారంభించారు. 108, 102 వాహనాలను జెండా ఊపి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... తమ ప్రభుత్వం తొలి ప్రాధాన్యత విద్య, వైద్యం అన్నారు. తాము అధికారంలోకి వచ్చాక ఈ రెండింటిపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ఏడాదిలోపు తమ ప్రభుత్వం వైద్యశాఖలో 14 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందన్నారు. వైద్య శాఖ బలోపేతమైతేనే ఆరోగ్య తెలంగాణ నిర్మాణమవుతుందన్నారు. దేశంలో ఇంత పెద్ద ఎత్తున వైద్య శాఖలో ఎవరూ భర్తీ చేయలేదన్నారు. దేశంలోనే అత్యధిక డాక్టర్లను అందించే లక్ష్యంతో పని చేస్తున్నామన్నారు. తెలంగాణ సమాజమే తమ కుటుంబం అనుకొని తాము ఉద్యోగాలు ఇచ్చామన్నారు. బీఆర్ఎస్ ఎనిమిది మెడికల్ కాలేజీలను ఇచ్చి కనీస వసతులు కల్పించలేదని విమర్శించారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు ఉద్యోగాలు ఊడితేనే యువతకు ఉద్యోగాలు వచ్చాయన్నారు. పరీక్షలు వాయిదా వేయమని చాలామంది డిమాండ్ చేశారని, కానీ విద్యార్థుల విలువైన సమయం వృథా అవుతుందని అలా చేయలేదన్నారు. కానీ గత ప్రభుత్వం పలుమార్లు వాయిదా వేసిందన్నారు. గత ప్రభుత్వం వరి వేస్తే ఉరి అన్నదని... తాము మాత్రం పంటలు వేసేలా ప్రోత్సహించామన్నారు. సన్నాలకు రూ.500 బోనస్ ప్రకటించామని గుర్తు చేశారు. తాము అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామన్నారు. రైతుల ఖాతాల్లో రుణమాఫీ డబ్బులు పడుతుంటే కొంతమందికి భయం పట్టుకుందన్నారు. సంక్రాంతికి ముందు గంగిరెద్దుల వాళ్లు వచ్చినట్లు కొంతమంది వస్తారని, కానీ వారు వచ్చేది పంచాయతీ ఎన్నికల కోసమే అన్నారు. సీఎంగా తన పనిని ఆపి పక్కన పెడితే... అభివృద్ధి ఆగిపోతుందన్నారు. అందుకే తాను పని మీద దృష్టి సారించానన్నారు. మీరు (కార్యకర్తలు, ప్రజలు) భుజాలపై మోస్తేనే తాము అధికారంలో కూర్చున్నామన్నారు. మాకు కుర్చీ రావడానికి కారణం ఈ ప్రజలు, కార్యకర్తలే అన్నారు. కాబట్టి ప్రభుత్వాన్ని కాపాడుకునే బాధ్యత మీదే అన్నారు. అందుకే ప్రతిపక్షం చేసే తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టే బాధ్యత కూడా మీదేనని సభకు వచ్చిన వారిని ఉద్దేశించి అన్నారు. పేదలపై కరెంట్ బిల్లు భారం తప్పించాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం 'గృహజ్యోతి' పథకాన్ని అమలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ పథకం కింద నెలకు 200 యూనిట్ల లోపు విద్యుత్ ను వినియోగించే కుటుంబాలకు ప్రభుత్వం ఉచితంగా కరెంట్ అందిస్తోంది. దీంతో ఆయా కుటుంబాలకు కరెంట్ బిల్లు చెల్లించే అవసరం తప్పింది. ఆమేరకు కుటుంబాలపై భారం తగ్గింది. ఈ పథకంపై తాజాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆసక్తికర ట్వీట్ చేశారు. పేదల ఇంట విద్యుత్ వెలుగులు పంచాలన్న ప్రజా ప్రభుత్వ సంకల్పం సత్ఫలితాలను ఇస్తోందని ఆయన పేర్కొన్నారు. గృహజ్యోతి పథకం కింద కేవలం హైదరాబాద్ లోనే 10.52 లక్షల కుటుంబాలు లబ్ది పొందుతున్నాయని సీఎం చెప్పారు. ఈ పరిణామం హర్షణీయం అని పేర్కొన్నారు. సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్ గా ఇందిరమ్మ పాలన నిలుస్తోందని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు.

## మాట మార్చడంతో సీఎం రేవంత్‌రెడ్డి పీహెచ్‌డీ

మొదటిపేజీ తరువాయి

రేవంత్ ఏడాది పాలన పూర్తవుతున్న సందర్భంగా రేవంత్ రెండు నాల్కల ఆణిముత్యాలను తెలంగాణ భవన్ వేదికగా హరీశ్‌రావు విడుదల చేశారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. రైతుబంధు, బతుకమ్మ చీరలు, ఎల్‌ఆర్ఎస్, పోటీ పరీక్షల వాయిదా, కులగణన సర్వే, కూల్చివేతలు, ఏక్ పోలీసు, మద్యం అమ్మకాలు, కాళేశ్వరం ప్రాజెక్టు, సోనియా గాంధీ బలిదేవత, పార్టీ ఫిరాయింపులు, శిలాఫలకాలు, పేపర్ యాడ్స్, మూసీ అభివృద్ధి, అడ్వైజర్లకు కేబినెట్ హోదా, యూట్యూబ్ చానెల్స్, ప్రజాస్వామ్య పునరుద్ధరణ, బూటకపు ఎన్‌కౌంటర్లపై రేవంత్ రెడ్డి మాట్లాడిన డబుల్ స్టాండర్డ్స్‌ను హరీశ్‌రావు వీడియో ఆధారాలతో ప్రజలకు చూపించారు. పై అంశాలపై ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఏం మాట్లాడిండు.. అధికారంలోకి వచ్చాక ఏం మాట్లాడిండు అనే విషయాలను కళ్లకు కట్టినట్లు తెలిపారు హరీశ్‌రావు. కేసీఆర్ రెండు పంటలకే రైతుబంధు ఇస్తున్నాడు.. మేం అధికారంలోకి వస్తే మూడు పంటలకు రైతుబంధు ఇస్తామన్న రేవంత్ వ్యాఖ్యలను హరీశ్‌రావు గుర్తు చేశారు. ఇక మంచి డిజైన్లతో ప్రతి ఆడబిడ్డకు రెండు చీరలు పంపిణీ చేస్తామన్న విషయాన్ని కూడా గుర్తు చేశారు హరీశ్‌రావు. ఎల్‌ఆర్ఎస్ విషయంలో రేవంత్ రెడ్డి మాట మార్చిన తీరును కూడా వివరించారు. ప్రభుత్వ ఉద్యోగాలకు సంబంధించి పోటీ పరీక్షల విషయంలో రేవంత్ రెడ్డిది డబుల్ స్టాండ్ కాదు.. ట్రిపుల్ స్టాండ్ అని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. కుల గణన సర్వేపై రేవంత్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఏం మాట్లాడారో విషయాన్ని హరీశ్‌రావు వివరించారు. ఇక కూల్చివేతల విషయానికి వస్తే.. తెలియక, అమాయకంగా కొనుగోలు చేసిన వారి విషయంలో రెగ్యులరైజ్ చేయొచ్చు కదా అని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మాట్లాడిండు.. అధికారంలోకి వచ్చాక కూల్చివేతలపై రేవంత్ రెడ్డి మాట మార్చారని హరీశ్‌రావు మండిపడ్డారు. అధికారం కోసం ఏక్ పోలీసు.. తర్వాత నో పోలీసు అని రేవంత్ అన్నారు. బెల్ట్ షాపుల వల్ల సంసారాలు నాశనం అవుతున్నాయి. ఇప్పుడేమో పల్లెలు తాగాలి.. ఖజానాలు నిండాలనే ధోరణితో విచ్చలవిడిగా బెల్ట్ షాపులకు అనుమతి ఇస్తున్నారని రేవంత్ అరాచకాలపై హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టడం, కూలిపోవడం జరిగిపోయిందని రేవంత్ వ్యాఖ్యానిస్తే.. కానీ ఆయన మంత్రివర్గంలో ఉన్న కొండా సురేఖ రంగ నాయక సాగర్ ద్వారా నీళ్లు విడుదల చేసిందని హరీశ్‌రావు గుర్తు చేశారు. టీడీపీలో ఉన్నప్పుడు సోనియా గాంధీ బలి దేవత అని అన్నడు. ఇప్పుడేమో సోనియమ్మ మా అమ్మ.. నాలుగు కోట్ల తెలంగాణ బిడ్డలకు కన్నతల్లి అని అంటుండు. పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన వారిని రాళ్లతో కొట్టి చంపండి అని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అన్నడు.. ఇప్పుడేమో పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నడు. శిలాఫలకాలపై కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అని ఎందుకు రాస్తున్నారు.. తెలంగాణ ముఖ్యమంత్రి అని రాయొచ్చు కదా..? అని ప్రశ్నించాడు. ఇప్పుడేమో ప్రతి శిలాఫలకంపై తన(రేవంత్ రెడ్డి) బొమ్మ వేయించుకుంటున్నాడంటూ హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. బీఆర్ఎస్ హయంలో అడ్వైజర్లకు కేబినెట్ హోదా కల్పిస్తే.. ప్రభుత్వ సలహాదారులకు కేబినెట్ హోదాకు వ్యతిరేకంగా కోర్టుల్లో పిటిషన్లు వేసిన రేవంత్ రెడ్డి.. ఇప్పుడేమో కాంగ్రెస్ ప్రభుత్వంలో అదే సలహదారులకు కేబినెట్ హోదా కల్పించారని హరీశ్‌రావు గుర్తు చేశారు.

## కేసీఆర్ ఒక మొక్క కాదు.. వేగుచుక్క : కవిత

మొదటిపేజీ తరువాయి

ఈ సమావేశంలో జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై కేసులు పెట్టి వేధిస్తే ఊరుకోబోము. ముఖ్యమంత్రి, మంత్రులు అదే పనిగా తిట్ల పరిపాలన చేస్తున్నారు. కేసీఆర్ పాలనలో నిధులు వరదలయ్యి పారేవి%౫% ఇప్పుడు రాష్ట్రంలో తిట్లు పారుతున్నాయని కవిత విమర్శించారు.

## హైదరాబాద్‌ను కాపాడాలనే హైడ్రా

మొదటిపేజీ తరువాయి

దీనికి కూడా తూట్లు పొడిచేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. హైదరాబాద్ సీఎల్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కొన్నేళ్లపాటు కేబినెట్లో మహిళలకు చోటు కల్పించని పార్టీ బీఆర్ఎస్ అని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో సమగ్ర సర్వే చేయించి ఆ తర్వాత దానిని అటకెక్కించారని విమర్శించారు. బీసీలకు బీఆర్ఎస్ అనుకూలమా? కాదా? చెప్పాలని నిలదీశారు. దామాషా పద్ధతిలో రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికీ ఫలాలు దక్కాల్సిన అవసరం ఉందన్నారు. అందుకే తాము బీసీ గణన చేపడుతున్నట్లు చెప్పారు.బతుకమ్మ చీరల పేరిట గత ప్రభుత్వం నేతన్నల జీవితాలను ఆగం చేసిందన్నారు. సూరత్ నుంచి చీరలను తెచ్చి ఇచ్చారని మండిపడ్డారు. ఆ చీరలు కూడా మహిళలు కట్టుకోవడానికి ఉపయోగపడలేదని... పంటచేలలో బెదురు పెట్టేందుకు ఉపయోగపడ్డాయని విమర్శించారు. ఒక్క డీఎస్సీ ఇవ్వని ప్రభుత్వం కేసీఆర్‌దే అన్నారు. గ్రూప్-1 పేపర్లు లీక్ చేసిన చరిత్ర ఉందని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ సినిమాకు శుభం కార్డు పడిందని చురక అంటించారు.

## మహారాష్ట్ర బీజేపీ ఎల్పీ పరిశీలకుల నియామకం

మొదటిపేజీ తరువాయి

దీనిపై బీజేపీ హైకమాండ్ దృష్టి సారించడంతో... మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలు వచ్చిన తొమ్మిది రోజుల తర్వాత ప్రభుత్వ ఏర్పాటు ఓ కొలిక్కి రానుంది. ఈ క్రమంలో బీజేపీ అధిష్ఠానం ఇద్దరు పరిశీలకులను నియమించింది. మహారాష్ట్ర బీజేపీ ఎల్పీ పరిశీలకులుగా కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీలను ప్రకటించారు. వీరిద్దరూ ముంబయి వెళ్లి మహారాష్ట్ర నూతన ప్రభుత్వ ఏర్పాటును పర్యవేక్షించనున్నారు. మహా సీఎంగా దేవేంద్ర ఫడ్నవీస్ దాదాపుగా ఖరారైనట్టే. నూతన సీఎం బీజేపీ నుంచే వస్తారని ఆపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్ నాథ్ షిండే, ఎన్సీపీ అధ్యక్షుడు అజిత్ పవార్ ఇప్పటికే తమ వైఖరి వెల్లడించారు. ఈ నేపథ్యంలో, ఫడ్నవీస్ పేరును ప్రకటించడం లాంఛనమే. గురువారం నాడు ప్రమాణస్వీకారోత్సం ఉంటుందని సమాచారం. ముంబయిలోని ఆజాద్ మైదాన్ లో ఆ మేరకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. మహారాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు చంద్రశేఖర్ భవాంకులే, బీజేపీ ఎమ్మెల్సీ ప్రవీణ్ దరేకర్ ప్రమాణ స్వీకార కార్యక్రమ ఏర్పాట్లను నేడు పరిశీలించారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, బీజేపీ జాతీయస్థాయి అగ్రనేతలు, బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరవుతారని తెలుస్తోంది.

## లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అన్ని పార్టీల లోక్‌సభాపక్ష నేతలతో భేటీ

మొదటిపేజీ తరువాయి

స్పీకర్ సభను వాయిదా వేయడం జరుగుతోంది. దాంతో పార్లమెంట్‌లో చర్చ చేపట్టడం ప్రభుత్వానికి ఇష్టం లేదని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. ఈ నేపథ్యంలో స్పీకర్ ఓంబిర్లా అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం మూడు గంటల నుంచి ఈ సమావేశం కొనసాగుతోంది. సభా కార్యకలాపాలు సజావుగా సాగేందుకు సహకరించాలని ఈ సమావేశంలో ఫ్లోర్ లీడర్లను స్పీకర్ కోరనున్నట్లు సమాచారం. కాగా పార్లమెంట్‌లో గౌతమ్ అదానీ వ్యవహారంపైన, మణిపూర్ అంశంపైన, సంభాల్, అజ్మీర్ ఘటనలపైన, నిరుద్యోగ సమస్యపైన ప్రభుత్వాన్ని నిలదీయాలని ప్రతిపక్షాలు భావిస్తున్నాయి. గత ఐదు రోజులుగా ప్రతిపక్షాలు ఇవే అంశాలపై చర్చకు పట్టుబడుతుండగా స్పీకర్ సభను వాయిదా వేస్తూ వస్తున్నారు. ఇవాల్టి ఫ్లోర్ లీడర్ల సమావేశం తర్వాతనైనా లోక్‌సభ కార్యకలాపాలు సజావుగా సాగుతాయో లేదో చూడాలి.

## జీవో 317పై ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కసరత్తు

### మార్గదర్శకాలు జారీచేసిన ప్రభుత్వం

హైదరాబాద్,డిసెంబర్8 తెలుగు వెలుగు ప్రతినిధి

జీవో 317కు సంబంధించి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ ప్రభుత్వం మార్గదర్శకాలను జారీ చేసింది. మంత్రివర్గ ఉపసంఘం సిఫార్సులకు అనుగుణంగా సీఎస్ శాంతికుమారి మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ మేరకు మార్గదర్శకాలతో కూడిన జీవో ఎంఎస్ నెం. 243, 244, 245 జారీ చేశారు. మెడికల్, స్పౌస్, మ్యూచువల్ ఆధారంగా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని వీటికి సంబంధించిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. మూడు కేటగిరీలకు సంబంధించి విడివిడిగా మార్గదర్శకాలను జారీ చేశారు. ఖాళీలకు లోబడి స్థానిక కేడర్‌లో మార్పు, బదిలీకి ప్రభుత్వం అవకాశం ఇచ్చింది. ఈ క్రమంలో ఆయా స్థానాల్లో ఉన్న ఉద్యోగులకు ఎలాంటి ఇబ్బందులేకుండా చూడాలని ప్రభుత్వం అందులో పేర్కొంది.

## మహిళలు ఏమైనా కుందేళ్లా?

మొదటిపేజీ తరువాయి

ప్రతి జంట ముగ్గురు పిల్లలను కనాలని ఆరెస్సెస్ సర్ సంఘ్ చాలక్ మోహన్ భగవత్ ఇటీవల పిలుపునిచ్చారు. దేశంలో జనాభా వృద్ధి రేటు తగ్గుదలపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ మహిళా నేత రేణుకా చౌదరి తీవ్రంగా స్పందించారు. దేశంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందని, పిల్లల్ని కంటే ఉద్యోగాలు దొరికే పరిస్థితి కూడా లేదన్నారు. ఉద్యోగం లేని అబ్బాయిలకు అమ్మాయిలను ఇచ్చేందుకు ఎవరూ ముందుకు రారన్నారు. మోహన్ భగవత్ ఎక్కువమంది పిల్లలను కనాలని చెబుతున్నాడని, కానీ అలా కనేందుకు మహిళలు కుందేళ్లు కాదన్నారు. ఈ మాటలు చెప్పేవాళ్లు ఎంతమంది పిల్లలను పెంచగలరు? అని ప్రశ్నించారు. అలా మాట్లాడేవారి అనుభవాలు ఏమిటో బాగా తెలుసని వ్యాఖ్యానించారు. దేశంలో పెరుగుతున్న ధరలపై ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఎవరైనా అనారోగ్యంతో ఆసుపత్రి పాలైతే చికిత్సకయ్యే ఖర్చు భారీగా ఉంటోందన్నారు.

# కాంగ్రెస్ డౌన్... డౌన్....

# సిఎం రేవంత్ రెడ్డి గద్దె దిగాలి

-కాంగ్రెస్ సర్కార్ వైఫల్యాలపై గర్జించిన బిజెపి....

-ఆరుగ్యారెంటీలు, హామీల అమలు కోసం జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో నిరసన,ఆందోళన కార్యక్రమాలు...

తెలుగు వెలుగు ప్రతినిధి
డిసెంబర్ 2



కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలు వాగ్దానాలు , ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో బిజెపి శ్రేణులు ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు.ఆయా నియోజకవర్గాల్లో ఈ సందర్భంగా భారీ వాహన ర్యాలీ నిర్వహించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా,నినాదాలు చేశారు. కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట చేపట్టిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులుబాస సత్యనారాయణరావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి అడ్డగోలు హామీలు వాగ్దానాలు చేసిందని, ముఖ్యంగా 100 రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని ఏ ఒక్క గ్యారెంటీ పథకాన్ని కూడా సక్రమంగా అమలు చేయలేదన్నారు. కాంగ్రెస్ అన్ని వర్గాల ప్రజలను నమ్మించి మోసం చేసిందన్నారు. ఎన్నికల ముందు పంటకు 500 బోనస్ అని , నేడు కేవలం సన్నవడ్లకే 500 బోనస్ అని రైతాంగాన్ని కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. రైతు భరోసా ను ఎగ్గొట్టిందన్నారు. రుణమాఫీ ప్రక్రియను గందరగోళంగా మార్చి, రైతుల జీవితాలతో ఆడుకుంటూ నేడు రైతు పండుగ పేరిట ప్రోగ్రాములు నిర్వహించడానికి సిగ్గుండాలన్నారు. అసలు ఏడాది కింద తీసుకున్న ప్రజా పాలన దరఖాస్తులు ఏమయ్యాయి..? ఎందరికి రేషన్ కార్డులు ఇచ్చారు...? ఇళ్ల స్థలాలు, 5 లక్షల రూపాయలు, పెన్షన్లు, నిరుద్యోగ భృతి, గృహలక్ష్మి, మహిళలకు రూ.2500 , కళ్యాణ లక్ష్మి నగదు తో పాటు తులం బంగారం , విద్యార్థినీ విద్యార్థులకు ఎలక్ట్రిక్ స్కూటర్లు, 5 లక్షల విద్య భరోసా కార్డు, ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ స్కూల్ , ప్రతి ఆటో కార్మికునికి ఇస్తామన్న రు.12,000 , తెల్ల రేషన్ కార్డు పై సన్న బియ్యం ఇలా చెప్పుకుంటూ పోతే కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు, గ్యారంటీలు అనేకం ఉన్నాయన్నారు. ఇచ్చిన హామీల్లో, గ్యారంటీల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తప్ప ఏ ఒక్క హామీని గ్యారంటీని సక్రమంగా అమలు చేయలేదన్నారు. కాంగ్రెస్ దమ్ము ధైర్యం ఉంటే ఇచ్చిన హామీలు, గ్యారంటీల అమలుపై శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు. కాంగ్రెస్ మోసాన్ని ఎండగడతామని, ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని విడిచి పెట్టే ప్రసక్తి లేదని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు. ఇట్టి కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిలపురమేష్, కొట్టె మురళీకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం వాసుదేవ రెడ్డి , మీడియా కన్వీనర్ కటకం లోకేష్, అసెంబ్లీ కన్వీనర్ దూబల శ్రీనివాస్, కార్పొరేటర్లు కోలగని శ్రీనివాస్, పెద్దపల్లి జితేందర్, పవన్, బండ రమణారెడ్డి, శ్రీనివాస్ , కన్న బోయిన ఓదెలు, సోమిడి వేణు, జాన పట్ల స్వామి, బల్వీర్ సింగ్ , మామిడి చైతన్య లతోపాటు నగర జోన్ బాధ్యులు, మండల అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ గారిని ఆశీర్వాదించ్చిన

### శ్రీ జగత్ చాముండేశ్వరి అమ్మవారి శక్తీ పీఠం గురువు

( తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి )

బిజెపి ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ ని జగత్ చాముండేశ్వరి అమ్మవారి శక్తి పీఠం గురువు తీర్థ ప్రసాదాలతో దీవించారు ఎన్నో ఉన్నత పదవులు ను అద్రోహించాలని పది కాలాలు పాటు చల్లగా ఉండాలని అమ్మవారి కటాక్షం ఉండాలని ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ఆయుష్షు నిండుగా ఉండాలని జగత్ చాముండేశ్వరి అమ్మ వారి చల్లని దీవెనలు ఉండాలని కోరుకుంటూ మీ స్వామీజీ బీజేపీ నేత జల్లీ మధుసూదన్ కూడా పాల్గొన్నారు



## అవగాహనతో ఎయిడ్స్ నివారణ.

తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 2

ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్, పమేలా సత్పతి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం నుండి జెండా ఊపి అవగాహన ర్యాలీని ప్రారంభించారు. ఈ అవగాహన ర్యాలీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.వెంకట్ రమణ తో పాటు, ప్రోగ్రామ్ అధికారులు, నర్సింగ్ స్టాప్, ఆఫీస్ స్టాఫ్, ఐ. ఎం.ఏ డాక్టర్స్ తో పాటు,పిలింభవన్ వరకు,తదనంతరం స్థానిక ఫిలింభవన్ లో ఎయిడ్స్ నివారణ కుష్టు వ్యాధి కేసుల గుర్తింపు పక్షోత్సవాల గురించి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అధ్యక్షతన అవగాహన సదస్సు జరిగింది. మొదట జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎయిడ్స్ వ్యాధి నివారణ గురించి, వాతావరణ మార్పుల గురించి అందరితో ప్రతిజ్ఞ చేయించారు.ఎయిడ్స్ వ్యాధి నివారణ చర్యల గురించి అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, డా. సుధ, మాట్లాడుతూ..ఎయిడ్స్ కేసులు తగ్గినప్పట్టికి, ఇంకా ప్రజల్లో అవగాహన పెందాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ.. ఎయిడ్స్ వ్యాధి అంటుకునే వ్యాధి కాదు,అంటించుకునే వ్యాధి అని యువకుల్లో ముఖ్యముగా దీని గురించి ఇంకా అవగాహన పెంచాలని దీని నివారణకు గాను టీకా పై పరిశోధనలు జరుగుతున్నప్పటికీ త్వరలో అందుబాటులోకి వస్తుందని తెలిపారు.కార్యక్రమము చివర్లో విశిష్ట సేవలందించిన ఐసీటీసీ కౌన్సిలర్స్ కు ప్రశాంస పత్రాలు బహుకరించారు. ఎయిడ్స్ పై ఉపాన్యాస పోటీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కాలేజీ విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు.కార్యక్రమములో జిల్లా క్షయ నివారణ అధికారి, డా రవీందర్ రెడ్డి, ఎయిడ్స్ ప్రోగ్రామ్ అధికారి సురేందర్ రెడ్డి, పి.ఓ, ఎం.హెచ్. ఎన్ డా సనా జవేరియా, ఐ.ఎం.ఏ ప్రెసిడెంట్, సెక్రెటరీలు డా. నరేశ్, కిషన్,ఎన్జీవో సంఘాల ప్రతినిధులు,హెచ్ఐవింవి ఈ సంఘం ప్రతినిదురాలు, ట్రాన్స్ జెండర్ అసోషియేషన్ అధ్యక్షురాలు, కాలేజీ విద్యార్థులు, హెచ్ఐవి, ఎయిడ్స్ కౌన్సిలర్స్, ఆశా కార్యకర్తలు మరియు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.




## ఎన్ హెచ్ ఆర్ సి మూడు మండలాల సమావేశం విజయవంతం

హాజరైన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ల భద్రయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోట రాజయ్య.

జిల్లా సంయుక్త కార్యదర్శిగా వెన్నపురెడ్డి కార్తీక్ రెడ్డి

మహాముత్తారం, కాటారం, మలహర్ మండలాల అధ్యక్షులుగా

వంగాల శ్రీనివాస చారి, మంత్రి సునీల్, వేల్పుల మహేందర్ నియామకం

తెలుగు వెలుగు ప్రతినిధి
డిసెంబర్ 02



జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు దుంద్ర కుమార్ యాదవ్ అధ్యక్షతన మహాముత్తారం, కాటారం, మలహర్ మండలాల నూతన కార్యవర్గ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్, ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రతి పౌరుడు తమకున్న బాధ్యతలను, హక్కులను తెలుసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. సమాజంలో జరుగుతున్న అవినీతి అక్రమాలను ప్రశ్నించడం అనేది సామాజిక బాధ్యతగా తీసుకోవాలని ఆయన కోరారు. భారత రాజ్యాంగ చట్టాలను అనుసరించి ప్రజలకు,ప్రభుత్వానికి వారధిగా ఉంటూ బలమైన లీగల్ ప్రొసీజర్, ప్రోటోకాల్ సిస్టంతో పేద ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా తమ సంస్థ కృషి చేస్తుందని ఆయన అన్నారు. నవ సమాజ నిర్మాణంలో మా సంస్థ చేస్తున్న కార్యచరణలో విద్యావంతులు, మేధావులు, అన్ని రంగాల ప్రతినిధులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోట రాజయ్య మాట్లాడుతూ నీతి నిజాయితీతో కూడిన సమాజ అభివృద్ధి కోసం తమ సంస్థ కృషి చేస్తుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా పలు మండల కమిటీలను ప్రకటించారు. జిల్లా సంయుక్త కార్యదర్శిగా: విన్నపరెడ్డి కార్తీక్ రెడ్డి మహా ముత్తారం మండల అధ్యక్షులుగా: వంగాల శ్రీనివాసచారి కాటారం మండల కమిటీఅధ్యక్షులుగా: మంత్రి సునీల్ ప్రధాన కార్యదర్శిగా: పసుల కృష్ణ ఉపాధ్యక్షులుగా: గాలి సమ్మయ్య, కట్టేకోళ్ల పర్వతాలుఅధికార ప్రతినిధిగా: గౌని సుధాకర్ గౌడ్ మలహర్ మండల కమిటీ అధ్యక్షులుగా: వేల్పుల మహేందర్ ప్రధాన కార్యదర్శిగా: తెప్పల రజిత ఉపాధ్యక్షులుగా: బొమ్మల సాయి కృష్ణ, వేల్పుల వెంకటేష్ అధికార ప్రతినిధిగా: గంగాధరి సమ్మయ్య గౌడ్ తదితరులకు నియామక పత్రాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు, హైకోర్టు న్యాయవాది ఎం రాకేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి శీలపాక నరేష్, జిల్లా ఉపాధ్యక్షులు ఆత్మకూరు స్వామి యాదవ్, సామాజిక ఉద్యమకారులు విజయగిరి సమ్మయ్య,నిడిగొండ మైనర్ బాబు తదితరులు పాల్గొని నూతనంగా బాధ్యతలు తీసుకున్న వారిని అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కార్యదర్శి వెన్నపురెడ్డి కార్తీక్ రెడ్డి, మహా ముత్తారం, కాటారం, మలహర్ మండల అధ్యక్షులు వంగాల శ్రీనివాసచారి, మంత్రి సునీల్, వేల్పుల మహేందర్ మరియు కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ మాకిచ్చిన ఈ అవకాశాన్ని నీతి,నిజాయితీతో అవినీతి,అక్రమాలకు తావు లేకుండా ప్రజా సమస్యల పరిష్కారం కోసం మరియు సంస్థ బలోపేతం కోసం జిల్లా, రాష్ట్ర కమిటీల ఆదేశాల మేరకు కృషి చేస్తామని వారు స్పష్టం చేశారు. మాపై నమ్మకంతో ఈ పదవులు అప్పగించిన రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

### కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు మరచి

## 6అబద్ధాలు-66 మోసాలు

### హుజురాబాద్ బిజెపి పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు...

( తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 2 )

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ బిజెపి పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 420 దొంగ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తవుతున్న ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను తీవ్రంగా మోసం చేయడం జరిగిందని గంగిశెట్టి రాజు ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాలను ప్రజలకు తెలియజేయడం కోసం సోమవారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం వ్యాప్తంగా కమలాపూర్ నుండి హుజురాబాద్ టౌన్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు..ఈ కార్యక్రమంలో కార్యక్రమ కన్వీనర్ జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, జిల్లా కార్యదర్శి కరుణాకర్, స్టేట్ కౌన్సిల్ మెంబెర్ పుప్పాల రఘు, జిల్లా కార్యదర్శి నరసింహ రాజు,మండల అధ్యక్షులు గంగిశెట్టి రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి తూర్పాటి రాజు, కౌన్సిలర్లు వెంకట్ రెడ్డి, నల్ల సుమన్, శక్తి కేంద్ర ఇంచార్జీ తిప్పబత్తిని రాజు, కమలాపూర్ అధ్యక్షులు అశోక్రెడ్డి,వీణవంక అధ్యక్షులు ఆదిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి తుమ్మ అశోక్,సీనియర్ నాయకులు పాడారి కొమరయ్య, నరాల రాజశేఖర్, కొలిపాక శ్రీనివాస్, గంగిశెట్టి ప్రభాకర్,మాజీ సర్పంచ్ పోతుల సంజీవ్, గంట సంపత్, యాళ్ల సంజీవరెడ్డి, కొలిపాక వెంకటేష్, మధిర రమేష్, ఆవుల సదయ్య, పడారి అనిల్, ఛత్తర్ సింగ్, ఐత సందీప్, కుసుమ సమ్మయ్య,హరీష్ హుజూరాబాద్ పట్టణ కమిటీ, బూత్ అధ్యక్షులు జిల్లా పదాధికారులు, పార్టీ ముఖ్య భాద్యతలున్న నాయకులు పాల్గొన్నారు.





## పద్మనాయక ఫంక్షన్ హాల్ కోసం కబ్జా చేసిన భూమిని ప్రభుత్వం స్వాదినం చేసుకోవాలి

స్వాదినం చేసుకున్న భూమిని గురుకులాలు,హాస్టల్స్ విద్యార్థుల కోసం కేటాయించాలి.

(తెలుగు వెలుగు ప్రతినిధి
కరీంనగర్ డిసెంబర్ 2)






సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కి పద్మనాయక ఫంక్షన్ హాల్ స్ పై పిర్యాదు చేశారు. అనంతరం అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ మాట్లాడుతూ..పద్మనాయక ఫంక్షన్ హాల్ ఏలాంటి నిర్మాణ అనుమతులు లేవని ఆరోపించారు. దీనపై రెవిన్యూ, నగరపాలక సంస్థ అధికారులతో ఈ భూమి పై సమగ్ర విచారణ చేయగలణి డిమాండ్ చేశారు. ఒకవేళ ప్రభుత్వ భూమి అని తెలితే తక్షణమే ఈ భూమిని అద్దె భవనాలల్లో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ గురుకులాలకు, హాస్టల్స్ విద్యార్థులకు స్వంత భవనాల కోసం కేటాయించాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో ఉన్న పద్మనాయక ఫంక్షన్ హాల్ లు గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని ఫంక్షన్ హాల్స్ నిర్మించుకున్నారని ఆరోపించారు. ఈ ఫంక్షన్ హాల్ కు నగరపాలక సంస్థ నుండి ఎలాంటి నిర్మాణ అనుమతులు లేవు. ప్రభుత్వ భూమిని కొన్ని సంవత్సరాలు గా కబ్జా చేసి అక్రమంగా నిర్మాణం చేస్తున్న ఫంక్షన్ హాల్ లకు గౌరవ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ నిధుల నుండి 30లక్షలు కేటాయించడం అన్యాయం అన్నారు. తక్షణమే ఈ నిధులను వెనక్కు తీసుకోవాలని కోరారు.పద్మనాయక ఫంక్షన్ హాల్స్ కు మూడు హాల్స్ ప్రభుత్వ నిబంధనలు ప్రకారం మూడు హాల్స్ కు పార్కింగ్ స్థలం లేదు.ఫంక్షన్ హాల్కు పర్మిషన్,పార్కింగ్ స్థలం, ఫైర్ సేఫ్టీ వంటివి ఏమి లేవని అన్నారు.కానీ ఇవి ఏవి పట్టించుకోకుండానే ప్రభుత్వ యంత్రాంగం ప్రభుత్వం నుండి వచ్చిన నిధులు కేటాయించి పునరుద్ధరణ పనులు చేపట్టడం పట్ల అధికారుల తీరు పై అనేక అనుమానాలు వస్తున్నాయిణి అన్నారు.పద్మనాయక ఫంక్షన్ హాల్స్ నిర్మాణం అనుమతులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పద్మనాయక ఫంక్షన్ హాల్స్ పై రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో సమగ్ర విచారణ చేయించాలని , ప్రభుత్వ భూమి అని తేలితే తక్షణమే ఆ భూమిని జిల్లాలో అద్దె భవనాలల్లో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ గురుకులాలకు లేదా హాస్టల్స్ కు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ప్రశాంత్ కుమార్, బద్రినేత, నాయకులు మహేష్, రాము పాల్గొన్నారు.

# ఫారెస్ట్ అధికారుల అసమర్ధత వల్లే పులి దాడులు

## - సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

కాగజ్ నగర్ : పట్టణంలోని ఎమ్మెల్యే గారి నివాసంలో ఈరోజు పత్రికా విలేకర్ల సమావేశంలో మాట్లాడిన సిర్పూర్ శాసన సభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫారెస్ట్ అధికారులు ఎంతసేపూ అక్రమ సంపాదన మీద దృష్టి పెట్టారని, అందుకే అటవీ సంరక్షణ మరియు పులుల సంరక్షణ మీద దృష్టి పెట్టలేకపోతున్నారని విమర్శించారు. ఎంతసేపూ ఫారెస్ట్ కేసులు పెట్టి డబ్బులు గుంజుదామనే యావలో ఉన్న ఫారెస్ట్ అధికారులు వెంటనే జిల్లాను వదిలి వెళ్తే ఈ జిల్లా బాగుపడుతుందని సూచించారు.పులుల దాడుల్లో మనుషులు, మనుషుల వలన పులులు చనిపోవడం అంటే ఇది పూర్తిగా ఫారెస్ట్ అధికారుల అసమర్ధతకు నిదర్శనమని విమర్శించారు.గత రెండేళ్లలో పులి నలుగురిని పొట్టన పెట్టుకుందని, అలాగే ఏనుగు దాడిలో ఇద్దరు చనిపోయారని , వారికి పూర్తి స్థాయిలో నష్టపరిహారం ఇంకా అందలేదని అన్నారు.కాగజ్ నగర్ మండలం గన్నారం గ్రామానికి చెందిన మోర్లే లక్ష్మీ కుటుంబానికి ఇంకో పది లక్షలు చెల్లించాలని, అలాగే ఐదు ఎకరాల భూమి కేటాయించాలని డిమాండ్ చేశారు.పులులకు రేడియో కాలరింగ్ వ్యవస్థ ఏర్పాటు చేస్తే పులులను ట్రాక్ చేయడం సులభతరం అవుతుందని, మహారాష్ట్ర విధానాన్ని అనుసరించాలని సూచించారు.రాబోయే శీతాకాల అసెంబ్లీ సమావేశాలలో ఈ విషయాలన్నీ లేవనెత్తుతామని అన్నారు.ఈ మీడియా సమావేశంలో భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొంగ సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ధోని శ్రీశైలం, జిల్లా కోశాధికారి అరుణ్ లోయ, పట్టణ అధ్యక్షులు సిందం శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు ఈర్ల విశ్వేశ్వర్, దెబ్బటి శ్రీనివాస్, బాల్క శ్యామ్ పాల్గొన్నారు.





# నేడు రెండు రాష్ట్రాల సీస్ ల భేటీ?

**హైదరాబాద్:డిసెంబర్ 02 తెలుగు వెలుగు ప్రతినిధి**

నేడు ఏపీ, తెలంగాణ అధికారులు భేటీ కానున్నారు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు జరుగుతు న్నాయి. ఏపీ, తెలంగాణ విభజనకు సంబంధించి ఇరు రాష్ట్రాల మధ్య నెలకొన్న పెండింగ్ అంశాలపై రెండు రాష్ట్రాల అధికారుల కమిటీ భేటీ కానుంది.రెండు రాష్ట్రాల సీఎస్‌ల నేతృత్వంలో.. ఏపీలోని మంగళగిరి %ూా్ర × × జ% కార్యాలయంలో జరిగే ఈ భేటీ లో రెండు రాష్ట్రాల మధ్య అపరిష్కృతంగా ఉన్న అంశాల పై చర్చించనున్నారు.





# విద్యార్థులకుతరగతి వారి కనీస సామర్ధ్యాలు వచ్చే విధంగా చూడాలి

## -ఎన్.శంకర్, మండల విద్యాధికారి, సదాశివపేట మండలం.

**(సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట)**

సదాశివపేట మండలంలో గల పెద్దాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాథమిక పాఠశాల తెలుగు మీడియం మరియు సెయింట్ పాల్స్ పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. ఉన్నత పాఠశాలలో అన్ని తరగతులను పరిశీలించడం జరిగిందని, 10వ తరగతి విద్యార్థులకు కొన్ని సూచనలు చేయడం జరిగిందని, ప్రాథమిక పాఠశాలలో తరగతి వారిగా విద్యార్థులకు కనీస సామర్ధ్యాలు వచ్చే విధంగా చూడాలని సూచించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో హెచ్.ఎం కృష్ణయ్య,ఇన్చార్జి హెచ్.ఎం భాగ్యలక్ష్మి, సిఆర్పి రాజేశ్వర్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.






# జయప్రదంగా ముగిసిన సీపీఎం నగర మహాసభలు.

## నగర కార్యదర్శిగా రామమోహన్,

**(తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి )**

విద్యుత్ భారాలపై ఈనెల 3న అంబేద్కర్ సర్కిల్లో సిపిఎం నిరసన.కడపలో ఈనెల 1వ తేదీన జరిగిన సిపిఎం నగర మహాసభలో 13 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నట్లు ఆ పార్టీ నగర కార్యదర్శి రామమోహన్ తెలియజేశారు.సోమవారం నాడు కడప నగరంలోని సిపిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సిపిఎం పార్టీ కడప నగర ఆరవ మహాసభలో నగర కమిటీ సభ్యులుగా దస్తగిరిరెడ్డి, కామనూరు శ్రీనివాసుల రెడ్డి, జమీల, చంద్రారెడ్డి, వెంకటేశ్వర్లు, కామేశ్వరమ్మ, కుమారస్వామిరెడ్డి లక్ష్మీ, రాజు, సుబ్బయ్య తో పాటు మరో ఇద్దరిని కోఆప్షన్ సభ్యులుగా మహాసభ ఎన్నికున్నదన్నారు.కడప నగరంలో అనేక సమస్యలు పరిష్కారం కాకుండా దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్నాయని, వాటి పరిష్కారం కోసం రానున్న కాలంలో సిపిఎం పార్టీ పెద్ద ఎత్తున పోరాటాలు చేయాలని నిర్ణయించిందన్నారు.కడప నగర సమగ్ర అభివృద్ధి కోసం రానున్న మూడు సంవత్సరాల కాలంలో నిర్దిష్ట ప్రణాళికతో కృషి చేయాల్సిన అవసరం ఉందని మహాసభ తీర్మానం చేసిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కడప నగర అభివృద్ధి పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన బాధ్యత ఉందన్నారు.నగరంలో ఉన్న ప్రభుత్వ భూములు కొంతమంది వ్యక్తులు స్వాధీనం చేసుకుని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ పెద్ద ఎత్తున దుర్వినియోగానికి పాల్పడ్డారని మహాసభ అభిప్రాయ పడిందన్నారు.ఆక్రమణలో ఉన్న ప్రభుత్వ భూములు అన్నిటిని తిరిగి స్వాధీనం చేసుకుని వాటికి రక్షణ గోడలు ఏర్పాటు చేసి ప్రజా అవసరాలకు వినియోగించాలని మహాసభ నిర్ణయించిందని తెలిపారు.కడప కార్పొరేషన్ లో విలీనమైన పంచాయతీల్లో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టడం లేదని, దీని కారణంగా విలీనమైన పంచాయతీల ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారన్నారు.బుగ్గ వంక ఆధునీకరణ




అప్రోచ్ రోడ్డు పనులు దశాబ్ద కాలంగా పూర్తి కాకుండా నిలిచిపోయాయని, వాటి అభివృద్ధి కోసం ప్రభుత్వం నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. షామీరియా మసీదు వద్ద బ్రిడ్జి నిర్మాణానికి ఆవసరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చిన ప్రభుత్వ పెద్దలు దాన్ని ఆచరణలో అమలు చేయడంలో శ్రద్ధ పెట్టడం లేదన్నారు.నగరంలోని మృత్యుంజయకుంటలో వర్షం వస్తే నీళ్లన్నీ ఇంటిలో ఉండే పరిస్థితి కనిపిస్తోందని, ఈ ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ట్రూ ఆప్ చార్జీల పేరుతో 9వేల కోట్లకు పైగా భారాన్ని ప్రజానీకం మీద వేశారని, తక్షణమే ఈ భారాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల మూడవ తేదీన ఉదయం 11 గంటలకు కడప నగరంలోని అంబేద్కర్ సర్కిల్లో నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రజానీకం సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పార్టీ నగర కమిటీ సభ్యులు దస్తగిరి రెడ్డి, కామనూరు శ్రీనివాసుల రెడ్డి , వేంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# సర్వీస్ రివాల్వర్ తో కాల్చుకుని ఎస్సై మృతి

**ములుగు జిల్లా: డిసెంబర్ 02 తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

సర్వీస్ రివాల్వర్ తో కాల్చుకుని ఓ ఎస్సై ప్రాణాలు విడిచిన విషాద ఘటన ములుగు జిల్లా లో సోమవారం ఉదయం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. వాజేడు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో రుద్రారపు హరీశ్ ఎస్సైగా విధులు నిర్వర్తిస్తు న్నాడు. ఈ క్రమంలోనే ఏటూరు నాగారం మండల పరిధిలోని ముళ్లకట్ట బ్రిడ్జి సమీపంలో ఉన్న ఓ రిసార్ట్ లో హరీశ్ తన సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకుని ప్రాణాలు విడిచాడు.ములుగు జిల్లాలో నిన్న ఉదయం జరిగిన భారీ ఎన్ కౌంటర్ తర్వాత వాజేడు ఎస్ఐ ఆత్మహత్య చేసుకోవడం కలకలం లేపుతుంది, ఉన్నంత అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు.ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.



# మా ఊరిలో క్రాసర్ పెట్టవద్దు

## నల్తూరు గ్రామ ప్రజలు సంగారెడ్డి కలెక్టర్ ఆపీస్ ముందు ధర్నా

## గ్రామ ప్రజలు అందరూ ఏకగ్రీవ తీర్మానం

## ధర్నా లో భారీగా వచ్చిన నల్తూరు గ్రామ ప్రజలు

**(తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

సంగారెడ్డి జిల్లా )జిన్నారం మండలం నల్తూరు గ్రామంలో గత మూడు రోజులుగా ఇటచితో క్రెసర్ కోసం పనిచేస్తున్నరు ఈ విషయం తెలిసిన గ్రామ ప్రజలు ఇటచిని చేస్తున్న పనిని అపి క్రెసర్ యాజమాన్యం కి ఇటచి తీసుకెళలి అని తెలిపిన ఇటచిని తీసుకు పోవడం లేదని 1వ తేది గ్రామస్తులు అందరూ గ్రామ సభ నిర్వహించి ఎటి పరిస్థితి లో మాగ్రమం లో క్రెసర్ పెట్టనివము అని తీర్మానం చేశారు తేదీ 2-12-2024 రోజున సంగారెడ్డి కలెక్టర్ ఆపీస్ ముందు ధర్నా చేసి కలెక్టర్ అందుబాటులో లేకపోవడం తో %ూూా% పరమేషం కి మరియు మైనినింగ్ అధికారి కి వినతిపత్రం అందించడం జరిగింది ఈ కార్యక్రమం లో నల్తూరు గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు




# దుబ్బమల్లన్న స్వామి జాతర ప్రారంభ కార్యక్రమానికి హాజరైన వొడితల ప్రణవ్

## దేవాలయాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం.

## వైభవంగా పెద్దపట్నం,కళ్యాణ కార్యక్రమాలు.

## ఘనంగా స్వాగతం పలికిన అధికారులు,నాయకులు.

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 02**

అత్యంత మహిమ కలిగిన కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారం,మినీ కొమరవెల్లిగా పేరుగాంచిన దుబ్బ మల్లన్న ఆలయాన్ని దర్శించుకోవడం ఆనందంగా ఉందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.సోమవారం రోజున జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ధర్మారంలో గల దుబ్బ మల్లన్న ఆలయంలో జరిగే పెద్దపట్నం కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆలయ అధికారులు,నాయకులు పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు.అనంతరం ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గంలోని ఆలయాల అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని త్వరలోనే ఆలయ కమిటీలు నియమించి దేవాలయల అభివృద్ధికి మరింత తోడ్పాటును అందిస్తామని అన్నారు.ఇటీవల వేములవాడకు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన నిధులే ఇందుకు నిదర్శనమని అన్నారు.కాగా అని ఆలయంలో వేసిన పెద్దపట్నం అందరినీ ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా కొడిమ్యాల విద్యార్థులకు క్రీడా పోటీలు

**కొడిమ్యాల:నవంబర్ 2(తెలుగు వెలుగు)**

కొడిమ్యాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం రోజున పాఠశాల విద్యార్థులు మరియు ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు నిర్వహించినట్లు పాఠశాల గేజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఏ విజయెంద్ర,పీ డీ బూట్ల రాజమల్లయ్య లు తెలిపారు. విద్యార్థులకు షటిల్ బ్యాడ్మింటన్, వాలీబాల్ విభాగాలలో పోటీలు నిర్వహించారు.ఉపాధ్యాయులకు కూడా బ్యాడ్మింటన్ క్రీడా పోటీలు ఎంతో ఉత్సాహంగా నిర్వహించారు.బ్యాడ్మింటన్ బాలికల విభాగంలో అఖిల,లౌక్య పదవ తరగతి విద్యార్థులు ప్రథమ బహుమతి సాధించగా గౌతమి,శ్రీ నిత్య ఆరో తరగతి విద్యార్థులు సాధించారు.వాలీబాల్ బాలుర విభాగంలో అద్విత్ టీం ప్రథమ, వర్ధన్ టీం ద్వితీయ బహుమతి సాధించాయి.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ క్రీడా పోటీలు నిర్వహించామని హెచ్ఎం విజయేంద్ర పిడి రాజమల్లయ్య లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎమ్ ఏ. విజయేంద్ర,ఫిజికల్ డైరెక్టర్ బూట్ల రాజమల్లయ్య, ఉపాధ్యాయులు హమీదుల ఖాన్, ప్రణీత,మన్మధ రెడ్డి, పద్మ,విమల, రమాదేవి,విజయలక్ష్మి, తిరుపతిరెడ్డి,అంజయ్య,సంపత్,రాజేంద్రప్రసాద్ రాజకుమార్, లక్ష్మీరాజం, రైస్,మోహన్ తదితరులు పాల్గొన్నారు.





# కడప జిల్లాలో రౌడీ షీటర్ దారుణ హత్య?

**కడప జిల్లా :డిసెంబర్ 02 తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

కడప జిల్లా ప్రొద్దుటూరులో రౌడీ షీటర్ దారుణ హత్యకు గురయ్యాడు. గాంధీ రోడ్డులో ఉన్న ఓ లాడ్జిలో ఆదివారం రాత్రి ఈ హత్య జరిగినట్టు తెలుస్తుంది, రౌడీ షీటర్ పప్పి అలియాస్ రాఘవేంద్రను దుండగులు ఆదివారం అర్ధరాత్రి మద్యం సీసాలతో తలపై కొట్టి హత్య చేసినట్లు పోలీసులు గుర్తించారు.పప్పి పలు కేసుల్లో ముద్దాయిగా ఉన్నాడు. లాడ్జికి వెళ్లిన పోలీసులు.. మృతదేహాన్ని పోస్టు మార్టంకు తరలించారు. లాడ్జి నిర్వాహకులను విచారించి, వివరాలు సేకరించారు.సమీపంలో ఉన్న సీసీటీవీ కెమెరాలను పరిశీలించి నిందితుల్ని గుర్తించే ప్రయత్నం చేస్తున్నారు. నగరంలో జరిగిన ఈ హత్య కలకలం రేపింది.



## విశాఖ టూ ఢిల్లీ పుష్ప తగ్గేదెలానయా ట్రెండ్ పైకి చూస్తే డ్రై ఫ్రూట్ డబ్బాలుతీరా లోపల చెక్ చేయగా మైండ్ బ్లాంక్ నయా ట్రెండ్ కి చెక్ పెట్టిన పోలీసు బాస్ లు

**విశాఖ.. తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

మత్తుపదార్థాల ఆనవాళ్లు లేకుండా చేస్తామంటూ ఏపీ ప్రభుత్వం గట్టి సంకల్పంతో ముందుకెళ్తుంటే.. గుట్టుచప్పుడు కాకుండా బిజినెస్ చేస్తున్నారు కేటుగాళ్లు. రోజుకో పద్ధతిలో డ్రగ్స్, గంజాయి స్మగ్లింగ్ చేస్తూ పోలీసులకే సవాల్ విసురుతున్నాయి. అయితే ప్రభుత్వ ఆదేశాలతో గతకొన్ని రోజలుగా యమా స్పీడుమీదున్న పోలీసులు.. లేటెస్ట్‌గా వైజాగ్‌లో ఓ ముఠా గుట్టు రట్టు చేశారు.దాదాపు 44 కిలోల గంజాయిని సీజ్ చేశారు. ఢిల్లీ కేంద్రంగా ఈ వ్యవహారం నడుస్తున్నట్లు తెలిపారు పోలీసులు. పక్కా సమాచారంతో గంజాయి ఉన్న కొరియర్ పార్సిల్స్‌ను వెనక్కు రప్పించామన్నారు. పరారీలో ఉన్న ముగ్గురిని త్వరలోనే పట్టుకుంటామని అంటున్నారు. పలు షాకింగ్ విషయాలు వెల్లడించారు. ఇక నుంచి ఏపీలో మత్తుపదార్థాలు అన్న మాట వినిపిస్తే దబిడిదిబిడే అంటున్నారు పోలీసులు. వచ్చే ఆరు నెలల్లో సీరియస్ డ్రైవ్ నిర్వహిస్తామని చెబుతున్నారు.



## జిన్నారం తైసీల్ ధర్ ఆఫీస్ ముందు నల్తూరు గ్రామ ప్రజల ధర్నా

**(సంగారెడ్డి జిల్లాతెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి )**

కంకర మెషిన్ లైసెన్స్ ను వెంటనే రాదు చేయాలి అని తైసీల్ దర్ కి మరియు పోలీస్ ఆపిసర్ %ఏఱ% కి వినతిపత్రం ఇచ్చిన నల్తూరు గ్రామ ప్రజలు ఈ రోజు జిన్నారం మండలం నల్తూరు గ్రామ ప్రజలు నల్తూరు గ్రామంలో అక్రమంగా క్రెసర్ పనులు ప్రారంభించినదుకు జిన్నారం తైసీలధర్ ఆఫీస్ ముందు ధర్నా చేసి తైసీధర్ గారికి మరియు పోలీస్ ఆపిసర్ %ఏఱ% గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది తక్షణమే కంకర్ మిషన్ లైసెన్స్ ను రాదు చేసి నల్తూరు గ్రామ ప్రజలను కాపాడాలి అని నల్తూరు గ్రామ ప్రజలు తెలిపారు అధికారులు స్పందించి తప్పకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో నల్తూరు గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో హాజరు అయినారు



## అంగన్వాడీలకు కనీస వేతనాలు అమలు అయ్యే విధంగా కేంద్రం దృష్టికి తీసుకెళ్ళండి: ఆడెపు వరలక్ష్మీ

**మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ను కలసి వినతి పత్రం ఇచ్చి కోరిన - మినీ అంగన్వాడి టీచర్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వరలక్ష్మి**

**తెలుగు వెలుగు నాగల్ గిద్ద ప్రతినిధి డిసెంబర్ 02**

హైదరాబాద్ లో మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ను వారి నివాసంలో (మినీ) అంగన్వాడీ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు ఆడెపు వరలక్ష్మీ మర్యాద పూర్వకంగా కలిసి రాష్ట్రంలో ఉన్న 3989 మినీ అంగన్వాడీ కేంద్రాలను ప్రధాన అంగన్వాడీ కేంద్రాలుగా అప్గ్రేడ్ చేసి,జనవరి నెల నుండి ప్రధాన అంగన్వాడీ లతో సమానంగా వేతనం అందజేస్తున్న మినీ అంగన్వాడీ లకు, కొన్ని కారణాల వల్ల మినీ అంగన్వాడీ లకు గత ఆరు నెలల నుండి పాత వేతనాలు జమ చేస్తున్నారని,దీంతో మినీ అంగన్వాడీ లు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు.ప్రధాన అంగన్‌వాడీ టీచర్లకు నెలకు రూ.13,650, మినీ అంగన్‌వాడీ టీచర్లకు రూ.7,800 చెల్లించేవారు .ప్రధాన అంగన్వాడీ కేంద్రంలో టీచర్ మరియు ఆయా విధులు నిర్వర్తిస్తారు కానీ మినీ అంగన్వాడీ కేంద్రంలో ఒక్కరే రెండు విధులు నిర్వర్తించాలి.నూతన ప్రభుత్వం ఏర్పడిన తరువాత మినీ నుంచి మెయిన్ అంగన్వాడీ గా అప్‌గ్రేడ్ చేయడంతో అందరికీ సమాన వేతనం లభించే అవకాశం ఏర్పడింది అని ఎంపీ దృష్టికి తీసుకెళ్లగా కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరగా మా సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని వారు హామీ ఇవ్వడం జరిగిందని తెలిపినారు చాలిచాలని వేతనాలతో విధులు నిర్వర్తిస్తూన్న మినీ అంగన్వాడీ లకు సగం వేతనాలు వెయ్యడం చాలా బాధాకరం అని రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం నుంచి ఒత్తిడి తెచ్చి పరిష్కరిస్తానని వారు హామీ ఇచ్చారన్నారు.అదే విధంగా పిల్లల ఆరోగ్యం మరియు విద్య పై కృషి చేస్తున్న అంగన్వాడీల కృషికి గుర్తింపుగా వారికి కనీస వేతనాలు అందించాలని ఈ పార్లమెంట్ సమావేశాల్లో కేంద్రం దృష్టికి మరియు కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి అన్నపూర్ణ దేవి దృష్టికి తీసుకెళ్తే అంగన్వాడీ లకు న్యాయం జరుగుతుంది అని, వేతనాలు చెల్లింపు లో కేంద్రం వాటాను పెంచే విధంగా చూడాలని వరలక్ష్మీ ఎంపీ నీ కోరగా, వారు సానుకూలంగా స్పందిచరన్నారు .ఈ కార్యక్రమంలో (మినీ) అంగన్వాడీ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.





## బి సి లకు రిజెర్వేషన్ లు 50 శాతం పెంచి. ఏ బి సి డి లుగా వర్గీకరణ చేయాలని బి సి డెడికేటెడ్ కమిషన్

**(తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి సంగారెడ్డి)**

బి సి ఐక్య వేదిక ప్రతినిధుల వినతి. బి సి ల రిజెర్వేషన్ ల పై బహిరంగ విచారణ కోసం సంగారెడ్డి జిల్లా కేంద్రం వచ్చిన వెనుక బడి న తరగతు ల డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ గారిని కలిసి న బి సి ఐక్య వేదిక సంగారెడ్డి జిల్లా ప్రతినిధులు ఈ సందర్భంగా. మాట్లాడుతూ జనాభాలో ఏబై శాతం పై గ ఉన్నప్పటికి రాజకీయ రిజర్వేషన్ లలో వెనుక బడి ఉన్నామని త్వరలో జరుగబోయే స్థానిక ప్రభుత్వల ఎన్నికలు అయిన పంచాయతీ లు మున్సిపాలిటీలు. ఇతర చట్ట సభలలో బి సి లకు జనాభా దమాషా ప్రకారం రిజర్వేషన్ లు కల్పించి, బి సి రిజర్వేషన్ లను ఏ బి సి డి లు గా వర్గీకరణ చేసి రాజకీయ ప్రతి నిధ్యం లేని బి సి కులాలకు రిజర్వేషన్ లు కల్పించి న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వనికి సమగ్ర నివేదిక ఇవ్వాలని. వినతిపత్రం లో కోరిన బి సి ఐక్య వేదిక ప్రతి నిధులు వెంకట హరి హార కిషన్, మేదరి మహేంద్ర సంఘం జిల్లా అధ్యక్షులు అంబదాస్, కుమ్మరి సంఘం ప్రధాన కార్యదర్శి కుమ్మరి సాయిలు, మేదరి మహేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీధర్ మహేంద్ర, లింగ బలిజ సమాజం మల్లికార్జున్ పాటిల్, వీర శైవ లింగాయత్ నాయకులు సిద్దేశ్వర్ తదితరులు పాల్గొన్నారు



## శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చర్యలు.

**కరీంనగర్ పోలీస్ కమీషనర్ - అభిషేక్ మొహంతి.**

**( తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 2 )**

కమీషనరేట్ పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ చర్యల దృష్ట్యా నియమ నిబంధనలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. సంబంధిత ఏసీపీ ల నుంచి అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ఊరేగింపులను నిర్వహించకూడదని తెలిపారు. అనుమతులు లేకుండా ఎటువంటి సభలు సమావేశాలు,ర్యాలీలు నిర్వహించకూడదని సంబంధిత అధికారుల నుండి అనుమతులు తప్పనిసరి అని తెలిపారు అనుమతుల కోసం దరఖాస్తు చేయడం ద్వారా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అట్టి కార్యక్రమానికి తగిన విధంగా పోలీసు శాఖ భద్రతాపరమైన చర్యలు చేపడుతుంది అన్నారు.ఈ చట్టం అమలులో వుండగా ఇతరులను గాయపరిచే విధంగా ఉండే వస్తువులు, మారణాయుధాలను ధరించి సంచరించకూడదు. రోడ్లు, ప్రజలకు ఉపయోగపడే ఇతర స్థలాల్లో జనాన్ని సమీకరించకూడదు.జన సంచారం అనుమతి పత్రాలలో పేర్కొన్నబడిన ప్రాంతాలలో మ్యూజిక్ లు, పాటలు, ప్రసంగాలు, రణగొణ ధ్వనులు చేయవద్దని కోరారు. ఈ ఉత్తర్వులు ఈనెల 31 వరకు అమల్లో ఉంటాయని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడే వారిపై హైదరాబాద్ నగర పోలీస్ చట్టం, 1348 ఫసలీ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని నగర పోలీస్ కమీషనర్ తెలిపారు.




## ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి కృషి చేస్తూ ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 02**

కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం బెజ్జంకి మండల కేంద్రంలో నియోజకవర్గ శాసనసభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ విస్తృతంగా పర్యటించారు.తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రజా విజయోత్సవాలలో భాగంగా తెలంగాణ మోడల్ స్కూల్లో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడా పోటీల్లో పాల్గొని 2కె రన్ ప్రారంభించారు..మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో గతంలో ఇచ్చిన హామీ మేరకు అసంపూర్తిగా ఉన్న డార్మెటరీ హాల్ నిర్మాణానికి 24 లక్షల నిధులతో చేపట్టిన పనులను ప్రారంభించారు..బెజ్జంకి మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డుపై సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వల్ల వర్షాకాలంలో రోడ్డుపై నీరు నిలిచి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు..గత వర్షాకాల సమయంలో డ్రైనేజీ వ్యవస్థ శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానని ఇచ్చిన హామీ మేరకు డ్రైనేజీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారు.డ్రైనేజ్ నిర్మాణ పనుల కోసం ఇరిగేషన్,రెవెన్యూ,పంచాయతీరాజ్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయి పర్యటన చేశారు అతి త్వరలోనే డ్రైనేజీకి ప్లానింగ్ చేసి పనులు ప్రారంభిస్తామన్నారు.



## ప్రజా పాలనవజ్రోత్సవ కళాజాత వేడుకల్లో సుడా చైర్మన్

**(తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 2)**

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సమాచార పౌరసంబంధాలశాఖ,సాంస్కృతిక సారధి సంయుక్త ప్రజాపాలన చైతన్య గీతాల ప్రచారంలో భాగంగా శాతవాహన యూనివర్సిటీ కూడలిలో ఆటపాటలతో 6 గ్యారంటీల సంక్షేమ పథకాలను వివరించారు.కార్యక్రమంలో కళాకారులు దుర్గ%శీ%మురళి,ఖైరి తిరుపతి, బొల్లాల వాణి,గొల్లపల్లి శ్రీకాంత్ ,పుల్ల శ్రావణ్,చిలుమల్ల రాధా, గస్గంటి సంధ్య,కంసాని ఉదయం,పంతంగి అర్చన, సోనీ పటేల్ పట్టణ నాయకులు పాల్గొన్నారు.



## అధికారులతో కలిసి హాస్టల్ ను సందర్శించిన

**హుజురాబాద్ మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు లంకదాసరి లావణ్య**

**తెలుగు వెలుగు ప్రతి నిధి కరీంనగర్ డిసెంబర్ 2**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట బాయ్స్ సోషల్ వెల్ఫేర్ హాస్టల్ ను (పాటశాల కళాశాల)ను పేరెంట్స్ కమిటీ జనరల్ సెక్రటరీగా ఫుడ్ మరియు పిల్లల హెల్త్ సమస్యల స్కూలు మౌలిక సదుపాయాల గురించి స్పెషల్ గా నాణ్యమైన భోజనం అందించాలని ఉద్దేశంతోటి మండల ప్రెసిడెంట్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ప్రిన్సిపాల్ లచ్చయ్య తో కలిసి హెల్త్ డాక్టర్ శ్రీధర్ చార్య 'ప్రోగ్రాంలో పాల్గొన్నారు. అనంతరం అధికారులు విద్యార్థులతో కలిసి భోజనం చేశారు..



## పెండింగ్ డబ్బులు చెల్లించిన తర్వాతనే కొత్త సర్వేలు చేస్తాము: ఆశ వర్కర్స్

**కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా తెలంగాణ**

**తెలుగు వెలుగు జిల్లా ప్రతినిధి, డిసెంబర్ : 02**

కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని డియంహెచ్ఓ కు ఆశ వర్కర్స వినతి పత్రాన్ని అందించారు. ఆశ వర్కర్స్ కు లెప్రసీ, పోలియో పెండింగ్ డబ్బులు చెల్లించిన తర్వాతనే కొత్త సర్వేలు చేపడతామని ఆసిఫాబాద్ జిల్లా వైద్యాధికారి సీతారాంకి ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు రాజేందర్ మాట్లాడుతూ, డిసెంబర్ 2 నుండి లెప్రసీ సర్వేలు చేయాలని ఆశా వర్కర్లకు అధికారులు చెబుతున్నారని, లెప్రసీ పల్స్ పోలియో పెండింగ్ డబ్బులు చెల్లించిన తర్వాతనే కొత్త సర్వే నిర్వహించాలని అన్నారు.



## యాదవుల ఐక్యతే లక్ష్యం యాదవ సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్

**తెలుగు వెలుగు ప్రతినిధి రాయికల్ డిసెంబర్ 2**

ఐక్యతే లక్ష్యంగా ముందుకు సాగుతామని యాదవ సంఘం అడహాక్ కమిటీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ అన్నారు..సోమవారం రాయికల్ మండలంలోని కట్కా పూర్ గ్రామంలో యాదవ సమావేశం నిర్వహించగా హాజరైన మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ యాదవులంతా ఐక్యంగా ఉండి జిల్లాలో యాదవ సంఘాన్ని బలంగా చేసుకుందామని అన్నారు..అనంతరం యాదవ సంఘ సభ్యత్వాలను నమోదు చేసి సభత్వం తీసుకున్న యాదవులకు మల్లేష్ యాదవ్ రసీదులను అందించారు..ఈ కార్యక్రమంలో..జిల్లా సలహాదారుడు రెబ్బాస్ మల్లన్న యాదవ్ యాదవ సంఘం అడహాక్ కమిటీ మండల ఇంచార్జి లు గంగుల తిరుపతి యాదవ్,మాదం మల్లేష్ యాదవ్,రాజేందర్ యాదవ్, ముద్దం రమేష్ యాదవ్, రాజేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు...



# 'ప్రజావాణి' దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి

## -కలెక్టర్ పమేలా సత్పతి

( తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 2 )

ప్రజావాణిలో ఫిర్యాదు చేసే దరఖాస్తులను.. నిర్లక్ష్యం చేయకుండా సత్వరం పరిష్కరించాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు లక్ష్మీ కిరణ్ (రెవెన్యూ), ప్రఫుల్ దేశాయ్(స్థానిక సంస్థలు), నగర పాలిక కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, శిక్షణ కలెక్టర్ అజయ్ యాదవ్ తో కలిసి దరఖాస్తులు స్వీకరించారు.కొన్నింటిని అక్కడికక్కడే పరిష్కరించారు.ప్రజావాణికి మొత్తం 259 దరఖాస్తులు వచ్చాయి. వీటిలో ప్రధానంగా భూ సమస్యల పరిష్కారానికి అధికంగా వచ్చాయి.అత్యధికంగా కరీంనగర్ నగరపాలికకు 24 దరఖాస్తులు, కరీంనగర్ ఆర్డిఓ కార్యాలయానికి 22,హుజురాబాద్ ఆర్డీవో కార్యాలయానికి 15, కరీంనగర్ రూరల్ తహేసీల్దార్ కార్యాలయానికి 17, జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయానికి 15 దరఖాస్తులు వచ్చాయి.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్ మాట్లాడుతూ.. సీఎం ప్రజా దర్బార్ లాగిన్ లో ఉన్న అన్ని అర్జీలను పరిష్కరించాలని ఆదేశించారు.ఇప్పటివరకు వచ్చిన పిటిషన్లు, పరిష్కరించిన వాటి వివరాల కాపీలను బుధవారం కార్యాలయానికి తీసుకురావాలని అన్ని మండలాల డిప్యూటీ తహసీల్దార్లకు సూచించారు.కార్యక్రమంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు, ఇబ్బంది పాల్గొన్నారు.



# ఈనెల 4 నుంచి ఆదిలాబాద్ పట్టణంలో "శక్తి అభియాన్" జాతీయ సదస్సు:ఆత్రం సుగుణక్క

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి

ఆదిలాబాద్ :ఆదిలాబాద్ పట్టణంలోని తిరుమల క్లాసిక్ గార్డెన్ లో ఈనెల 4,5,6 తేదీల్లో శక్తి అభియాన్,ఇందిరా ఫెలోషిప్ జాతీయ సదస్సు నిర్వహించడం జరుగుతుందని..ఇందిరా ఫెలోషిప్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కోఆర్డినేటర్,కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జి ఆత్రం సుగుణక్క తెలిపారు.రాహుల్ గాంధీ ఆదేశాలతో మహిళలు అన్ని రంగాలలో ఎదగాలని... ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుండి జాతీయ సదస్సులు మొదలుపెట్టి దేశం మొత్తం జరిగే విధంగా సదస్సులు ఏర్పాటు చేస్తామన్నారు..ఈ కార్యక్రమానికి శక్తి అభియాన్ జాతీయ చైర్మన్ మణిశర్మ,జాతీయ కోఆర్డినేటర్ సౌజన్య,తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ శివలాల్, తెలంగాణ రాష్ట్ర మహిళా ప్రతినిధులు సీతక్క, (పంచాయతీరాజ్ మినిస్టర్ మరియు శిశు సంక్షేమ, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు),గుమ్మడి వెన్నెల (తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారధి చైర్పర్సన్), పలువురు ముఖ్య వక్తలు పాల్గొంటారని తెలిపారు.ఆత్రం సుగుణక్క క్యాంపు కార్యాలయం, ఉట్నూర్



# ప్రజావాణికి 43 ఫిర్యాదులు

సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలనిజిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులకు సూచించారు కలెక్టరేట్ కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 43 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ మాధురి ( రెవిన్యూ ), ట్రైనీ కలెక్టర్ మనోజ్, డి ఆర్ ఓ పద్మజ రాణి లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.





# మార్కెట్ యార్డ్ సెక్రెటరీ కి, తాడిపత్రి

(తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి )

తాడిపత్రి మార్కెట్ యార్డులో పత్తి కొనుగోలు కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలని మద్దతు ధర 7520 అదనంగా 2475 రూపాయలు బోనస్ కలిపి 100 కేజీ ల కి 10000 రూపాయలకు ఇచ్చే ఏర్పాటు చేసి కొనుగోలు కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలని కోరుతూ అనంతపురం జిల్లా తాడపత్రి మార్కెట్ యార్డ్ పరిధిలో తాడిపత్రి మండల కేంద్రంలో ఉన్న గ్రామాలు బ్రాహ్మణపల్లి బందర్లపల్లి ఇగుడూరు పులి ప్రొద్దుటూరు తిమ్మేపల్లి భోగసముద్రం కావెట్ సముద్రం వరదాయపల్లి చల్లవారిపల్లె కొట్టాలపల్లి ఎగువపల్లి దిగుపల్లి కొనుగుంటపల్లి తేరన్నపల్లి తిమ్మాపురం పెద్ద పడమల చిన్న పడమర కోమలి రావెంకటం పల్లి చిన్నపల్లి వ %శీ%గనూరు గ్రామాల్లో ఈ నెల ఈ సంవత్సరం ఆగస్టు నెలలో పత్తి సాగు చేయడం జరిగింది.ఈ సాగు చేసిన పంట మొల్చిన తర్వాత దాదాపు 70 రోజులు వర్షం కురువకపోవడం వల్ల దిగుబడి బాగా తగ్గిపోయింది వీటితోపాటు అనేక తెగులు రావడం వల్ల కూడా దిగుబడి తగ్గిపోయింది ఈ మండలంలోగానే కాకుండా యాడికి పెద్దపప్పూరు పెద్దవడుగూరులో ఉండే మండల గ్రామాల్లోని అనేకమంది రైతులు ఈ పత్తి పంటను సాగు చేయడం జరిగింది వీటితోపాటు ఈ ప్రాంత వ్యవసాయ డివిజన్ పరిధిలో ఉన్న ఎల్లనూరు పుట్లూరు నార్పల తాడిపత్రి పెద్దపుడమల మండలాల గ్రామాల్లో అనేక గ్రామాల్లో చాలా వేల సంఖ్యలో పత్తి పంటను సాగు చేయడం జరిగింది. ఈ సాగు చేసిన పంట ఈరోజు రేటు లేకపోవడంలా రైతులందరూ తన ఇంట్లోనే నిల్వ చేసుకోవడం జరిగింది.ఈ ఖరీఫ్ సీజన్లో పత్తి సాగు చేసి అనేక నకిలీ విత్తనాల వలన భూత్పూర్ అనే తెలంగాణ ప్రాంతంలో దాదాపు 600 రూపాయలకు ఒక ప్యాకెట్ చొప్పున కొనుగోలు చేయడం జరిగింది. ఇవి అనేక విధమైన నకిలీలు రావడం వల్ల మొ లకశాతం తగ్గిపోయి దిగుబడి కూడా పూర్తిగా తగ్గిపోయింది. వీటికి ఏ విధమైన బిల్లులకు ఇవ్వకపోవడం వల్ల రైతులకు తీవ్రంగా నష్టపోవడం జరిగింది అంతేకాకుండా స్థానిక దుకాణాల్లో కూడా అనేకమంది బిల్లులు ఇవ్వకుండా రెండు మూడు రకాల కంపెనీలు విత్తనాలు కలిపి ఇవ్వడం వల్ల పట్టి పంట పూర్తిగా దిగుబడి తగ్గుబోయి రైతులు తీవ్రంగా నష్టపోవడం జరిగింది. వీటితోపాటు పంట వేసిన తర్వాత దాదాపు రోజులు భూమిలో తేమ లేకపోవడం వల్ల పూర్తిగా పంట దిగుబడి తగ్గిపోయింది. ఇదే అతను చూసుకొని బయట దళారులు పత్తిలో తేమ శాతం ఎక్కువగా ఉన్నదని తక్కువ ధరకు 6000 దాదాపు 60 రూపాయలు కిలో చొప్పున కొనుగోలు చేస్తున్నారు. రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు కావున ఈ సంవత్సరం ఈ పత్తి సాగు చేసే రైతులు చాలామంది కౌలు రైతులు వీరిలో కౌలు ప్రభుత్వం గుర్తింపు కార్డులు మంజూరు విషయంలో జాప్యం చేయడం జరిగింది.దీనివల్ల కౌలు రైతులు పూర్తిగా నష్టపోవడం జరుగుతుంది గ్రామ లో ఎవరైనా పత్తి సాగు చేసినారో గ్రామసభ నిర్వహించి ఏదైతే నా సాగు చేసి ఉంటే వారికి కొనుగోలు చేసే విధంగా వెసులుబాటు కల్పించాలని కోరుతూ వెంటనే ప్రభుత్వం పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభించాలని రాష్ట్రంలో సీడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సిసిఐ నుండి







ఈ సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా 65 కేంద్రాలను నిర్ణయించడం జరిగింది. వీటిలో అనంతపురం జిల్లాకు రెండు కేంద్రాల కేటాయించడం జరిగింది. వీటిని ఒక్కటే మాత్రమే ఇప్పటివరకు ప్రారంభించారు మరొకటి వెంటనే ప్రారంభించలేకపోవడం వలన రైతులు చాలా నష్టపోవడం జరుగుతుంది. ఆ ఒకటే తాడపత్రి మార్కెట్ యార్డ్ లో ప్రారంభించాలని కోరుతూ మద్దతు ధర 7520 తో పాటు బోనస్ 2475 కల్పి 10,000 ఇచ్చే విధంగా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు వెంటనే చర్యలు చేపట్టే విధంగా తీసుకోవాలని కోరుతూ ఈరోజు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తరపున కోరుతున్నాం. నకలు కాపీలుజిల్లా కలెక్టర్ కి, అనంతపురం స్థానిక ఎమ్మెల్యే కి, తాడిపత్రి అనంతపురం పార్లమెంట్ సభ్యులుకి, అనంతపురం తాడిపత్రి తాసిల్దార్ కార్యాలయం

# ఎస్సారెస్పీ ప్రభుత్వ భూములను పరిరక్షించాలని ఇంజనీర్ ఇన్ చీఫ్ ఇరిగేషన్ ( ఈ ఎన్ సి ) కి వినతి

తెలుగు వెలుగు ప్రతినిధి



తేది 02-12-2024

శ్రీయుత గౌరవనీయులైన ఇంజనీర్ ఇన్ చీఫ్ ఇరిగేషన్ (ENC) హైదరాబాద్,తెలంగాణ ప్రభుత్వం గారికి,

విషయం:హుజురాబాద్ పట్టణంలోని సైదాపూర్ రోడ్డు లో గల శ్రీరాం సాగర్ ప్రాజెక్టు(SRSP) ప్రధాన కాలువను ఆనుకొని ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమిని కాపాడుట గురించి.

పై విషయాన్ని పురస్కరించుకొని తమరికి తెలియజేయునది ఏమనగా హుజురాబాద్ పట్టణంలోని సైదాపూర్ రోడ్డును ఆనుకొని ఉన్న ఎస్సారెస్పీ డివిజన్ (1) పరిధిలో గల ప్రభుత్వ భూమిని కొంత మంది ఆక్రమించుకొని అక్రమంగా ఇండ్లు నిర్మాణాలు చేపడుతున్నారు ఇట్టి నిర్మాణాలకు స్థానిక మున్సిపల్ కార్యాలయం నుండి ఎటువంటి అనుమతులు లేవు ఇట్టి విషయమై ఎస్సారెస్పీ డివిజన్ (1) ఈఈ గారికి ఆర్డీవో హుజురాబాద్ గారికి అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్)గారికి సైతం ఫిర్యాదు చేయడం జరిగింది.కావున అట్టి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుని అట్టి ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని విన్నపం.

ఇట్లు
మీ విశ్వాసపాత్రుడు
టేకుల శ్రావణ్
ఇ.నెం 12-348/1 కాకతీయ కాలనీ,
హుజురాబాద్
పిన్:505468
సెల్:9866364154

ఎస్సారెస్పీ ప్రభుత్వ భూములను కాపాడాలని కోరుతూ... ఇంజనీర్ ఇన్ చీఫ్ ఇరిగేషన్ (ప్రాజెక్టులు) హైదరాబాద్ కార్యాలయంలో యువజన కాంగ్రెస్ నేత టేకుల శ్రావణ్ వినతి పత్రం అందజేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...హుజురాబాద్ పట్టణ నడిబొడ్డున సైదాపూర్ రోడ్డులో గల ఎస్సారెస్పీ ప్రభుత్వ భూమిని కొంత మంది ఆక్రమించుకొని పలు నిర్మాణాలు చేపడుతున్నారని ఎస్సారెస్పీ డివిజన్ (1) పరిధిలో గల ప్రభుత్వ భూమి ఎడమ,కుడి కాలువకు ఇరువైపులా భూములు కబ్జా చేసి యదేచ్ఛగా మున్సిపల్ కార్యాలయం నుండి ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్నారని ఇదంతా జరుగుతున్న మున్సిపల్ అధికారులు అటువైపు కన్నెత్తి చూడటం లేదని అన్నారు ఇట్టి విషయమై హుజురాబాద్ ఆర్ డి ఓ కి ఫిర్యాదు చేసినట్టు అడిషనల్ కలెక్టర్ దృష్టి కి తీసుకువెళ్ళినట్టు తెలిపారు ఎస్సారెస్పీ ఎడమ,కుడి వైపుల కొన్ని ఎకరాలు అక్రమించుకున్నారని అట్టి ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై తగు చర్యలు, తీసుకొని అట్టి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంటే ప్రభుత్వ కార్యాలయాలకు ప్రజా ప్రయోజనాలకు అనుగుణంగా ఉంటుందని అన్నారు .ఈ విషయమై హుజురాబాద్ ఆర్ డి ఓ కి అడిషనల్ కలెక్టర్ కి సైతం ఫిర్యాదు చేసి వారి దృష్టి కి తీసుకు వెళ్లినప్పటికీ చర్యలు తీసుకోలేదు అని తెలియజేశారు, అందుకే చీఫ్ ఇంజనీర్ దృష్టికి తీసుకు వచ్చినట్లు తెలిపారు..కచ్చితంగా ఇట్టి విషయమై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో న్యాయపోరాటం చేస్తానని తెలిపారు.

# జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ ల అమలుకు బీసీ డెడికేషన్ కమిటీ ఏర్పాటు:

## బూసాని చంద్రశేఖర్, బీసీ డెడికేటెడ్ కమిషన్ చైర్మన్.

సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి

బీసీ సంఘాలు కుల సంఘాల అభిప్రాయాల సేకరణ జరిపిన బీసీ డెడికేటెడ్ కమిషన్

సంగారెడ్డి, డిసెంబర్ 02:- స్థానిక సంస్థల ఎన్నికల్లో జనాభా ప్రాతిపదికన బీసీ రిజర్వేషన్లు అమలు కోసం బీసీ డెడికేటెడ్ కమిషన్ ను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని బిసి డేడికేటెడ్ కమిషన్ చైర్మన్, విశ్రాంత ఐఏఎస్ అధికారి బూసాని చంద్రశేఖర్ అన్నారు. సోమవారం సంగారెడ్డి జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో మెదక్ ఉమ్మడి జిల్లాకు సంబంధించి బీసీ కుల సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు ఇతర కుల సంఘాల నాయకుల ఫిర్యాదులను వినతులను బీసీ డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ క్రాంతి వల్లూరు బీసీ డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ కు స్వాగతం పలికారు. జిల్లాలో బీసీ ల స్థితిగతులను కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా బీసీ డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ వివిధ కుల సంఘాల నుండి విజ్ఞప్తులు, వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి వివిధ కుల సంఘాల నాయకులు 24 వినతులను అందజేశారు. జనాభా ప్రాతిపదికన క్షేత్రస్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం జరిపించిన సమగ్ర కుటుంబ సర్వే ఆధారంగా పూర్తిస్థాయిలో జనాభా వివరాలు సేకరించి ప్రభుత్వానికి నివేదిక సమర్పించ నున్నట్లు కమిషన్ చైర్మన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మెంబర్ సెక్రెటరీ బి సైదులు ఐ ఎఫ్ ఎస్, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, బీసీ సంక్షేమ శాఖ డిడి, ఆర్ రమేష్ , జిల్లా బి సి సంక్షేమ అధికారి/ మెదక్ జిల్లా ఇంచార్జి బి సి సంక్షేమ అధికారి జగదీష్, సిద్దిపేట జిల్లా బి సి సంక్షేమ అధికారి షేక్ అహ్మద్, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి అఖిలేష్ రెడ్డి, ఆర్డీవో రవీందర్ రెడ్డి , డీఎస్పీ సత్తియ్యా గౌడ్, వివిధ కుల సంఘాల నాయకులు, స్వచ్ఛంద సంస్థల నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# అక్కను చంపిన తమ్ముడు.. మహిళా కానిస్టేబుల్ దారుణ హత్య..

## హయత్‌నగర్ లో విధులకు వెళ్తుండగా ఘటన..

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి

రంగారెడ్డి జిల్లాలో పరువు హత్య కలకలం రేపింది. కుటుంబ సభ్యులకు ఇష్టం లేకుండా పరువు హత్య చేసుకున్నందుకు మహిళా కానిస్టేబుల్‌ను సొంత సోదరుడు హత్య చేశాడు. ఇబ్రహీంపట్నంలో ఈ పరువు హత్య జరిగింది. ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్‌లో ఈ ఘటన సోమవారం ఉదయం జరిగింది.రాయపోల్‌లో నివాసం ఉంటున్న మహిళా కానిస్టేబుల్ నాగమణిని ఆమె సోదరుడు పరమేష్ కారుతో ఢీకొట్టి కొడవలితో నరికి చంపాడు. నాగమణి కుటుంబ సభ్యులకు ఇష్టం లేకుండా కులాంతర వివాహం చేసుకోవడంతో కక్ష పెంచుకన్న పరమేష్ మాటు వేసి అక్కను చంపేసినట్టు పోలీసులు గుర్తించారు. రాయపోలు నుంచి మన్యగుడ రహదారిపై ద్విచక్ర వాహనంపై కానిస్టేబుల్ నాగమణి ప్రయాణిస్తుండగా మాటు వేసి హత్యకు పాల్పడ్డాడు. మృతురాలు నాగమణి స్వస్థలం రాయపోలుగా గుర్తించారు. ప్రస్తుతం హయత్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో నాగమణి పనిచేస్తోంది.నెల రోజుల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నట్టు గుర్తించారు.నాగమణి ప్రేమ వివాహం కుటుంబ సభ్యులకు ఇష్టం లేకపోవడంతో హత్యకు పాల్పడినట్టు తెలుస్తోంది. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు..



# బైక్ ఐచర్ వ్యాన్ ఢీ ప్రమాదంలో వ్యక్తి మృతి

కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా

తెలంగాణ తెలుగు వెలుగు జిల్లా ప్రతినిధి, డిసెంబర్: 02

కాగజ్ నగర్ : కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండల కేంద్రంలో ఐచర్ వ్యాన్ బైక్ ఢీ కొన్నాయి. కాగజ్ నగర్ బస్ స్టాండ్ సమీపంలో జరిగిన ఘోర ప్రమాదంలో యువకుడు అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. మృతిచెందిన యువకుడు స్థానిక ఓల్డ్ కాలనీకి చెందిన వ్యక్తిగా గుర్తించారు, మృతి చెందిన వ్యక్తి వృత్తిరీత్యా ఫోటోగ్రాఫర్ గా పేరు జీవన్ గా గుర్తించారు. ప్రమాద విషయంపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది అని పోలీసులు తెలిపారు.



# నర్సింగ్ కళాశాలకు సీఎం రేవంత్ రెడ్డి వర్చ్యువల్ గా శంకుస్థాపన

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 2**

తెలంగాణ ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండల కేంద్రంలో నూతనంగా మంజూరైన ప్రభుత్వ నర్సింగ్ కళాశాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోమవారం హైదరాబాద్ నుండీ వర్చ్యువల్ గా శంకుస్థాపన చేశారు.కరీంనగర్ ప్రభుత్వ వైద్య కళాశాల నుండి నర్సింగ్ కళాశాల నుంచి నిర్వహించిన వర్చ్యువల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమీలా సత్పతితో కలిసి మానకొండూర్ శాసనసభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు.




# మండలస్థాయి వ్యాసరచన పోటీ విజేతలకు బహుమతుల ప్రదానం

**-ఎన్.శంకర్,మండల విద్యాధికారి, సదాశివపేట మండలం.**

**(సంగారెడ్డి తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట)**

ప్రజాపాలన-ప్రజా విజయోత్సవాలు పురస్కరించుకొని సదాశివపేట మండల స్థాయిలో పునరుద్ధరించే ఇంధన వనరుల వినియోగం అనే అంశంపై వ్యాసరచన పోటీ నిర్వహించడం జరిగిందని,ఈ వ్యాసరచన పోటీ విజేతలు:1.కె.శ్రీజ-సెయింట్ మేరీ హై స్కూల్-సదాశివపేట, 2.వి.సిద్ధార్థ-తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ సదాశివపేట , 3.రిదాతబస్సుమ్-జెడ్పిహెచ్ఎస్-పెద్దాపూర్, విజేతలకు మండల తరుపున బహుమతుల ప్రధానం చేసి అభినందనలు తెలుపడం జరిగిందని,ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిఆర్పి రాజేశ్వర్ మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.




# బీసీ రిజర్వేషన్ కోసం అధికారిని కలిసిన వీరశైవ సమాజ సభ్యులు నాయకులు

**సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి**

బి సి. డెడికేటెడ్ కమిషన్ అధ్యక్షులు శ్రీ భూసాని వెంకటేశ్వర్లు రిటైర్డ్ ఐఏఎస్ కలిసిన వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంగారెడ్డి జిల్లా కార్యవర్గం. ఈరోజు బీసీ రిజర్వేషన్ల కోసం రాష్ట్రప్రభుత్వం ఏర్పాటు చేసిన డెడికేషన్ కమిషన్ కలిసి రిజర్వేషన్ల కోసంవినతి పత్రం ఇవ్వటం జరిగింది ఇందులో అధ్యక్షులు టి పృథ్వీరాజు గారు ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల మల్లికార్జున్ పాటిల్ గారు ఉపాధ్యక్షులు సంగి శెట్టి గారు భరతప్పగారు సెక్రెటరీ శెట్టి మల్లికార్జున గారు మహిళా ఉపాధ్యక్షురాలు వీరమనేమ్మ గారు పాల్గొన్నారు








# యాసిడ్ దాడికి గురైన యువతి కుటుంబ సభ్యులను పరామర్శించిన

**ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి**

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ డిసెంబర్ 02**

నారాయణఖేడ్ నియోజకవర్గం సిర్గాపూర్ మండల పరిధిలోని వాసర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు హన్మంత్ రావు గారి కూతురు ఇంట్లో ఎవరూ లేని సమయంలో గుర్తు తెలియని వ్యక్తి యువతిపై యాసిడ్ పోయడంతో తీవ్రంగా గాయపడిన అమ్మాయిని ఆసుపత్రిలో గత కొన్ని రోజులుగా చికిత్స పొందుతూ నిన్న యువతి మరణించిన విషయం తెలుసుకొని వారి నివాసానికి ఎమ్మెల్యే సంజీవరెడ్డి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి ధైర్యం చెప్పి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారు అనంతరం దీనికి కారణం నిందితులను ఏక్కడున్న వారిని పట్టుకుని వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు శివాజీ పాటిల్,బాల్ రెడ్డి,ప్రకాష్ రావు, పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ,జేవంత్,బీమ్ రెడ్డి, కధీనాథ్ సెట్,వెంకట్ రెడ్డి,సంజీవ్ రెడ్డి,సంజీవులు,విఠల్ రెడ్డి,బాబు రావు, మాణిక్,యేశప్ప,తదితరులు పాల్గొన్నారు





# ప్రతి ఒక్కరు సేవా భావాన్ని అలవర్చుకోవాలి,నిరుపేదలకు అండగా నిలవాలి

**-నంది అవార్డు గ్రహీత ప్రభు..**

**-దుప్పట్లు చీరలు పంపిణీ చేసిన సునీల్ కు ఘనంగా సన్మానం...**

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 2**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మారుతి నగర్ ప్రాంతంలో నివాసం అంటున్న నిరుపేద వృద్ధులు వితంతువులకు చలి వణికిస్తున్న సమయంలో కన్న వారే పట్టించుకోని ఈ రోజుల్లో జమ్మికుంట సెయింట్ జోసెఫ్ హై స్కూల్ కరస్పాండెంట్ సునీల్ సోమవారం 10 కుటుంబాలకు 10 వేలు విలువ చేసే దుప్పట్లు చీరలు పంపిణీ చేయడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నంది అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్ (ప్రభు) మాట్లాడుతూ సునీల్ మానవత్వంతో గత 25 సంవత్సరాల నుండి జమ్మికుంట ప్రాంతంలో ఉన్నటువంటి ఎందరో నిరుపేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించడంతోపాటు విద్య వ్యాపారంగా కాకుండా జ్ఞాన సమాజ నిర్మాణం కోసం పాటుపడ్డారని,తమ విద్యాసంస్థలు చదివినటువంటి నిరుపేద విద్యార్థిని విద్యార్థులు ఇంజనీర్లు డాక్టర్లు లాయర్లు రాజకీయ నాయకులు ఉపాధ్యాయులు మేధావులు అయ్యారని తెలిపారు.నాటి నుండి నేటి వరకు అనేక సేవా కార్యక్రమాలు చేసి వందలాది కుటుంబాలకు చేయూతను అందించడంలో ముందు వరుసలో ఉన్నాడని అభివర్ణించాడు. ప్రతి ఒక్కరు సేవా భావాన్ని అలవర్చుకొని నిరుపేదలకు అండగా నిలవాలని కోరారు.మారుతి నగర్ ప్రాంతంలో ఉన్నటువంటి కాగితాలు ఇనుప సామాన్లు ఏరుకుని జీవించే నిరుపేద కుటుంబాలను గుర్తించి వారికి పక్కా ఇండ్లు, కుల ధ్రువీకరణ పత్రాలు అందజేయాలని రెవెన్యూ అధికారులకు విజ్ఞప్తి చేశారు.అనంతరం సునీల్ శాలువాతో సత్కరించి అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు.



















# టెట్ అభ్యర్థులకు ఉచిత కోచింగ్

**పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి**

**( తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 2 )**

వివిఎన్ఆర్ క్లాసెస్ ఆధ్వర్యంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న టెట్ అభ్యర్థులకు ఉచిత శిక్షణ తరగతులను టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ లో అల్ఫోర్స్ విద్యా సంస్థ ఆధ్వర్యంలో ఐఐటి నీటిలో శిక్షణ ఇచ్చిన మాదిరిగానే టెట్ అభ్యర్థులకు శిక్షణ ఇవ్వనున్నట్లు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి పేర్కొన్నారు ఈ మేరకు ఆయన క్యాంప్ ఆఫీస్ లో టెట్ శిక్షణకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఇప్పటికే పలు నియోజకవర్గాల పర్యటించిన పర్యటనలో భాగంగా నిరుద్యోగులకు అందుబాటులో ఉచితంగా ఆల్ ఫోర్స్ ఈ క్లాస్ యాప్ ను అందజేయగా అందులో ఇప్పటికే 50000 మంది అభ్యర్థులు రిజిస్టర్ చేసుకున్నట్లు ఆయన తెలిపారు అందులో 56 కాంపిటీటివ్ ఎగ్జామ్స్ సంబంధించి స్టడీ మెటీరియల్ ఉంచినట్లు ఆయన వివరించారు అలాగే కరీంనగర్ చెందిన యువత కోసం టెట్ అభ్యర్థులకు ఉపయోగపడేలా వీఎన్నార్ క్లాసెస్ పేరుతో తరగతులు నిర్వహించనున్నట్లు చెప్పారు ఇందులో భాగంగా తరగతులు జిల్లా కేంద్రంలోని టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ లో తరగతులు ఉంటాయన్నారు ఎందుకోసం అభ్యర్థులు డిసెంబర్ 3,4 తేదీలలో ఆన్లైన్లో రిజిస్టర్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు రిజిస్ట్రేషన్ చేసుకున్న అభ్యర్థులను ఎంపిక చేసి తరగతులు నిర్వహిస్తామని ఆయన వివరించారు ఎందుకోసం హైదరాబాదు నుంచి సీనియర్ ఫ్యాకల్టీ తో తరగతులు నిర్వహిస్తామని చెప్పారు ఎందుకు సహకరించిన కిడ్స్ ట్యుటోరియల్ నిర్వాహకులు సత్యం టీచర్స్ అకాడమీ నిర్వాహకుడు చందు లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ తరగతులు ఉదయం 9 గంటల నుంచి ఐదు గంటల వరకు తరగతులు ఉంటాయని అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.






# జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ ల అమలుకు బీసీ డెడికేషన్ కమిటీ ఏర్పాటు:

**బూసాని వెంకటేశ్వర రావు బీసీ డెడికేటెడ్ కమిషన్ చైర్మన్.**

**బీసీ సంఘాలు కుల సంఘాల అభిప్రాయాల సేకరణ జరిపిన బీసీ డెడికేటెడ్ కమిషన్**

**సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి**

సంగారెడ్డి, డిసెంబర్ 02:- స్థానిక సంస్థల ఎన్నికల్లో జనాభా ప్రాతిపదికన బీసీ రిజర్వేషన్లు అమలు కోసం బీసీ డెడికేటెడ్ కమిషన్ ను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని బిసి డేడికేటెడ్ కమిషన్ చైర్మన్, విశ్రాంత ఐఏఎస్ అధికారి బూసాని వెంకటేశ్వర రావు అన్నారు. సోమవారం సంగారెడ్డి జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో మెదక్ ఉమ్మడి జిల్లాకు సంబంధించి బీసీ కుల సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు ఇతర కుల సంఘాల నాయకుల ఫిర్యాదులను వినతులను బీసీ డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ క్రాంతి వల్లూరు బీసీ డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ కు స్వాగతం పలికారు. జిల్లాలో బీసీ ల స్థితిగతులను కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా బీసీ డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ వివిధ కుల సంఘాల నుండి విజ్ఞప్తులు, వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి వివిధ కుల సంఘాల నాయకులు 24 వినతులను అందజేశారు. జనాభా ప్రాతిపదికన క్షేత్రస్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం జరిపించిన సమగ్ర కుటుంబ సర్వే ఆధారంగా పూర్తిస్థాయిలో జనాభా వివరాలు సేకరించి ప్రభుత్వానికి నివేదిక సమర్పించ నున్నట్లు కమిషన్ చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మెంబర్ సెక్రెటరీ బి సైదులు ఐ ఎఫ్ ఎస్, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, బీసీ సంక్షేమ శాఖ డిడి, ఆర్ రమేష్ ,జిల్లా బి సి సంక్షేమ అధికారి/ మెదక్ జిల్లా ఇంచార్జి బి సి సంక్షేమ అధికారి జగదీష్, సిద్దిపేట జిల్లా బి సి సంక్షేమ అధికారి షేక్ అహ్మద్, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి అఖిలేష్ రెడ్డి, ఆర్డీవో రవీందర్ రెడ్డి , డీఎస్పీ సత్తియ్యా గౌడ్, వివిధ కుల సంఘాల నాయకులు, స్వచ్ఛంద సంస్థల నాయకులు తదితరులు పాల్గొన్నారు.






# బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై నిషేదాజ్ఞలు కొనసాగింపు.

## కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి.

( తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 2)

సాధారణపౌరులు,ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కరీంనగర్ కమీషనరేట్ పరిధిలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై అమల్లో ఉన్న నిషేదాజ్ఞలను ఈ నెల 31 వరకు పొడిగించడం జరిగిందని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాధులు వస్తున్న నేపధ్యంలో ఈ చర్యలు తీసుకోవడం జరిగిందని పేర్కొన్నారు.మద్యం సేవించి మద్యం ప్రియులు వీధుల్లో, రోడ్లపై అసభ్యపదజాలంతో మాట్లాడుతుడటం, అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమించింది.మద్యంప్రియుల ఆగడాలకు కళ్ళెం వేయడంతోపాటు ప్రజల భద్రత, రక్షణ కోసం ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాల పరిమితి పొడిగించబడే అవకాశం ఉంది. ఐపిసి 188.హైదరాబాద్ నగర పోలీసు చట్టం, ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేదాజ్ఞలు ఉల్లఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కమిషనర్ హెచ్చరించారు.



# అంత్యక్రియ కార్యక్రమంలో పాల్గొన్నా

## శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మరియు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ డిసెంబర్ 02

నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ పరిధిలోని ఆప్తులు సుల్తాన్ సాబ్ మాజీ ఎంపీటీసీ గారి తండ్రి మరణించిన విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి వారి భౌతిక దేహానికి నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మరియు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి మరియు ఈ కార్యక్రమంలో వారితోపాటు ముంతాజ్ సెట్,పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీలు, వహీద్ తదితరులు పాల్గొన్నారు



# పలు కుటుంబాలకు పరామర్శించిన

## మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ డిసెంబర్ 02

నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని పలువురు ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని సోమవారం రోజున మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి పలు కుటుంబాలకు పరామర్శించడం జరిగింది.సయ్యద్ మహాతబ్ పటేల్ (చోటు పటేల్ )గారి,ప్రదీప్ వారి తండ్రి భరిడే మారుతీ రావ్ గారి,జావీద్ వాచ్ సెంటర్ గారి కుమారుడు రిజ్వాన్ గారి, అబ్దుల్ ఖాదర్ గారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యాన్ని చెప్పిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మండల తాజా మాజీ జెడ్పిటిసి లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు పరమేష్,మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్, వైస్ చైర్మన్ పరశు రాం, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, మాజీ ఎంపిటిసి ముజామిల్, ఉంది నాయకులు అబ్బు పటేల్, మల్గొండ, సర్దార్ నాయక్, శంకర్ నాయక్ తదితరులు ఉన్నారు.





# ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల్లో పాల్గొన్నా









## నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ డిసెంబర్ 02

నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ కేంద్రం లోని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ నారాయణఖేడ్ లో ఈరోజు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరకాలం కావస్తున్న సందర్భంగా ఇంత చక్కటి పరిపాలనను ప్రజలకు అందిస్తున్న సందర్భంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల్లో పాల్గొన్న శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని రంగాల్లో నారాయణఖేడ్ నియోజకవర్గాన్ని తెలంగాణ రాష్ట్రంలోనే నంబర్ వన్ నియోజకవర్గంగా. తీర్చిదిద్దుతామన్నారు, ఈ ప్రజా పాలన ప్రతి ఒక్కరి కి ప్రతి పథకం అందే విధంగా మా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు, విద్య వైద్యం మరియు రైతుల సంక్షేమమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం,అని అన్నారు మరియు ఆసుపత్రిలో మాత్రలు అందుబాటులో ఉండే విధంగా చూడాలని అన్నారు ఒకవేళ లేకపోతే కూడా నా దృష్టికి తీసుకు రావాలని తీసుకొస్తే నేను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని కావాలంటే ఆసుపత్రి కోసం స్పెషల్ ఫండ్ ను కూడా ముఖ్యమంత్రి గారి దగ్గర నుండి తీసుకురావడానికి నేను సిద్ధంగా ఉన్నానని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు ఆసుపత్రికి వచ్చే రోగులను కూడా మర్యాద పూర్వకంగా వారిని మాట్లాడి వారికి సరైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు అనంతరం ఎమ్మెల్యే ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రిలో పనిచేసే వైద్యులకు మరియు స్టాఫ్ నర్స్, మరియు ఆస్పత్రి సిబ్బంది లకు ప్రభుత్వం తరఫున వారికి సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు హాస్పిటల్స్ సూపర్ డెంట్ , మున్సిపల్ కమిషనర్ జగ్ జీవన్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శెట్కార్ మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, వివేకానంద కౌన్సిలర్, పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ, శంకర్ ముదిరాజ్,నరేష్ యాదవ్ మరియు ఆసుపత్రిలోని వైద్యుల బృందం మరియు ఆస్పత్రి సిబ్బందులు తదితరులు పాల్గొన్నారు

# అక్రమంగా పశువులను తరలిస్తున్న వ్యాన్ ను పట్టుకున్న టాస్క్ ఫోర్స్ అధికారులు

కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా

తెలంగాణ తెలుగు వెలుగు జిల్లా ప్రతినిధి, డిసెంబర్ : 02

కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐ పి ఎస్ ఆదేశాల మేరకు మహరాష్ట్ర నుండి కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా మీదుగా హైదరాబాద్ కి మరియు వివిధ జిల్లాలకు పశువులను అక్రమ రవాణ చేస్తున్నారు అన్న సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ పోలీసులు నిందితులను పట్టుకున్నట్లు సీఐ రాణా ప్రతాప్ తెలియచేశారు. టాస్క్ ఫోర్స్ సీఐ రాణా ప్రతాప్ తెలిపిన వివరాల ప్రకారం, సోమవారం తెల్లవారుజామున టాస్క్ ఫోర్స్ అధికారులకు అందిన పక్కా సమాచారం మేరకు మహారాష్ట్ర నుండి బొలోరో వాహనం లో పశువులను అక్రమంగా తీసుకొని వస్తున్నారు అన్న సమాచార%శీ% మేరకు వంజిరి గ్రామానికి దగ్గర లో తనిఖీలు చేస్తున్న క్రమంలో బోలోరో మాక్స్ %టూ 12 ు% 1515 వ్యాన్లో అక్రమంగా తరలిస్తున్న 9 ఆవులను పట్టుకోవడం జరిగిందన్నారు. అట్టి వ్యాన్ డ్రైవర్ నీ పట్టుకొని విచరించగా డ్రైవర్ పేరు 01). సద్దాం సర్ఫుద్దిన్ షేక్ %=/శీ% గోయగం విలేజ్ అఫ్ వాంకిడి మండలం,02). బోడ మంగేష్ నరసింహ %=/శీ% సుర్ద పూర్ , చంద్రాపూర్, మహారాష్ట్ర స్టేట్.బండి లో ఉన్న ఆవుల కి సంబంధించి వాటి యొక్క ఓనర్ 03). అజీమ్ షాదుల్ షేక్, %=/శీ% కాగజ్నగర్.బొలెరో వ్యాన్ యొక్క ఓనర్ 04). మహమ్మద్ రియాజ్ ఖురేషీ , %=/శీ% హైదరాబాద్. ఇందులో ఉన్న పై నలుగురి వ్యక్తులను పట్టుకొని కాగాజ్ నగర్ రురాల్ పోలీస్ స్టేషన్లో అప్పగించి వారిపై కేసు నమోదు చేసినట్లు సీఐ రాణా ప్రతాప్ వెల్లడించారు. జిల్లా లో ఎవరు ఐన పశువులను అక్రమ రవాణ చేసే వారిపై, అలాగే వారికి సహకరిస్తూ ఉన్న వారి యొక్క వివరాలు తెలిచేయాలి అని అలాంటి వారి పై క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం అని సీఐ రాణా ప్రతాప్ తెలియచేశారు. అలాంటి వారి వివరాలు మాకుతెలియచేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడుతాయి అని తెలియజేశారు. ఈ టాస్క్ లో సీఐ రాణా ప్రతాప్, ఎస్ఐ వెంకటేష్, పీసి రమేష్, మధు సిబ్బంది పాల్గొన్నారు.



# అంతర్జాతీయ క్రికెట్ స్టేడియానికి కర్ణాటక సీఎం శంకుస్థాపన

బెంగళూరు, నవంబర్ 2తెలుగు వెలుగు:

కర్ణాటక రాష్ట్రంలోని తుమకూరు జిల్లా కేంద్రంలో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం నిర్మించాలన్న దీర్ఘకాలిక డిమాండ్ ఎట్టకేలకు నెరవేరింది. ఈ మేరకు 'కర్ణాటక ఇండస్ట్రియల్ ఏరియాస్ డెవలప్‌మెంట్ బోర్డు' నుంచి కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోషియేషన్‌కు భూకేటాయింపు జరిగింది. స్టేడియం నిర్మాణానికి మొత్తం 41 ఎకరాల భూమిని కేటాయించారు. ఈ నేపథ్యంలో కర్ణాటక సీఎం సిద్ధరామయ్య సోమవారం ఉదయం తుమకూరులో క్రికెట్ స్టేడియం నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు. మొత్తం 41 ఎకరాల్లో నిర్మించనున్న ఈ స్టేడియాన్ని రెండేళ్లలో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందుకు మొత్తం రూ.150 కోట్లు వ్యయం కానున్నట్లు అంచనా వేశారు. స్టేడియం పూర్తయితే ఇక్కడ అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్‌లు జరగనున్నాయి.



# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆర్టిఐ కమిషనర్లను నియమించాలి

తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబర్ 2

సమాచార హక్కుచట్టం కమిషనర్లను నియమించాలని మాదగోని సత్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా ఆయన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు సోమవారం హైదరాబాద్ లోని సమాచార హక్కు చట్టం సాధన కమిటి జాతీయ కార్యాలయంలో జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ మరియు రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు సూర స్రవంతి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాదగొని సత్యం మాట్లాడుతూ ఆర్టిఐ కమిషనర్ ఆఫీస్ లో కమిషనర్ లు లేక వేల దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయి అని అన్నారు. కావున ప్రభుత్వం వెంటనే ఆర్టిఐ కమిషనర్లను నియమించాలి అని అన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీఐ కమిషనర్లను వెంటనే నియమించాలి అని అన్నారు. తెలంగాణ లో వివిధ రకాల ప్రభుత్వ కార్యాలయలలో ఎన్నో ఆర్టీఐ దరఖాస్తులకు సరైన సమాధానాలు ఇవ్వకుండా ఆర్టీఐ కార్యకర్తలకు అధికారులు స్పందించక నిర్లక్ష్యం చేస్తూ దరఖాస్తులు వేలల్లో పెండింగ్ లో ఉన్నాయి అని అన్నారు. ఆర్టీఐ దరఖాస్తులకు స్పందించి తక్షణమే పరిష్కారం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం,తెలంగాణ మహిళా కార్యనిర్వహక అధ్యక్షురాలు జి.ప్రియ రెడ్డి,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తుల మహేష్ గౌడ్,యాదగిరి ముదిరాజ్,శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ జూనియర్ కళాశాల లో సైబర్ నేరాలు మరియు ట్రాఫిక్ నియమ నిబంధనల పై అవగాహన సమావేశాన్ని నిర్వహించిన పోలీసు శాఖ :

తెలుగు వెలుగు ప్రతినిధి రాయికల్.డిసెంబర్ 2:

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల రాయికల్ లో జగిత్యాల జిల్లా సైబర్ నేరాల నియంత్రణ కోఆర్డినేషన్ సెల్ పోలీసు శాఖ వారి ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థిని విద్యార్థులకు రాయికల్ పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీ సుధీర్ రావు గారు పోలీసు శాఖ అనుబంధ కళాబృందం చే ఒక అవగాహన సమావేశాన్ని కళాశాల ప్రాంగణంలో నిర్వహించి సైబర్ నేరాలను నియంత్రించడానికి తగు అవగాహన కల్పించారు.. ఈ సందర్భంగా ఎస్సై సుధీర్ రావు గారు మాట్లాడుతూ ట్రాఫిక్ పైన అవగాహన కల్పించారు లైసెన్స్ లేని వారు వాహనాలు నడపకూడదని .. హెల్మెట్ లేకుండా వాహనం నడపడం ప్రమాదకరమని మరియు ఎట్టి దుర్వ్యసనాలకు అలవడకుండా చక్కగా విద్యాభ్యాసం చేసి విద్యార్థులు తమ జీవితాలను సార్ధకం చేసుకోవాలని సందేశించారు మరియు కళాబృంద గాయకులు పిల్లల్లో నైతిక సామాజిక విలువలు సూచించే పలు పాటలు పాడి విద్యార్థినీ విద్యార్థులను అలరించారు. సమావేశాన్ని ఉద్దేశించి కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ శ్రీ. పుప్పాల దేవేందర్ చరిత్రోపన్యాసకులు, ప్రోగ్రాం కన్వీనర్ ఎస్. రాజేంద్రప్రసాద్ జె .ఎల్ ఇంగ్లీష్ మరియు పి మనోహర్ రెడ్డి ఫిషరీస్ లెక్చరర్ లు ఈ నేపథ్యంగా పలు సూచనలు ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో ఏఎస్ఐ దేవేందర్, ఉపన్యాసకులు బృందం మరియు బోధ నేతల సిబ్బంది పాల్గొన్నారు..



# కామ్రేడ్ బాల మల్లేష్ ఆకస్మిక మరణం తీరని లోటు:

## సిపిఐ,సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శులు ఉమా మహేష్,కీలుకాని లక్ష్మణ్..

తెలుగు వెలుగు ప్రతినిధి

సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ బాల మల్లేష్ ఆకస్మిక మరణం రాష్ట్ర వామపక్ష ఉద్యమానికి తీరని లోటని సిపిఐ,సిపిఎం మండల కార్యదర్శులు ఉమా మహేష్,కీలుకాని లక్ష్మణ్ లు విచారణ వ్యక్తం చేశారు.జీడిమెట్ల పారిశ్రామికవాడలోని షాపూర్ నగర్ హమాలీ యూనియన్ అడ్డా వద్ద కామ్రేడ్ బాల మల్లేష్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కామ్రేడ్ బాల మల్లేష్ విద్యార్థి ఉద్యమం నుంచి యువజన కార్మిక రాష్ట్ర జాతీయ సంఘాలకు నాయకత్వం వహించి అనతి కాలంలోనే పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా,జాతీయ కౌన్సిల్ మెంబర్ గా ఎదిగి విద్యార్థి యువజన కార్మిక,పేదల పక్షాన పోరాడినటువంటి వ్యక్తి కామ్రేడ్ బాల మల్లేష్ అని రాష్ట్రంలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని రంగారెడ్డి జిల్లాలో ప్రభుత్వ భూములు గుర్తించి పేదలకు నివాస స్థలం కోసం పోరాడేనటువంటి వ్యక్తి అని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు, దేవదానం, ఎండి జాకీర్ హుస్సేన్,కరుణాకర్,భాష,దుర్గానాయక్,వీరేష్,సిపిఐ జిల్లా నాయకులు కే.స్వామి, హరినాధరావు,నరసింహారెడ్డి,చంద్రకాంత్,సుంకిరెడ్డి,శేఖర్ తదితరులు పాల్గొన్నారు..



# వివేకానంద నగర్ అయ్యప్ప దేవాలయంలో ఘనంగా హరిహరపుత్ర అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం...

తెలుగు వెలుగు ప్రతినిధి

వివేకానంద నగర్ లోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో శ్రీశ్రీశ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి 18 కళాశాల మహా పడిపూజ మహోత్సవం ఆదివారం రాత్రి ఘనంగా జరిగింది. సీనియర్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి గురు స్వామి ఆహ్వానం మెరకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి పాల్గొన్నారు. మాన్యశ్రీ అరుణ్ గురు స్వామి కనకమలములచే నిర్వహించిన మహా పడిపూజ మహోత్సవంలో వడ్డేపల్లి రాజేశ్వరరావు శ్రీ అయ్యప్ప స్వామి దివ్య దర్శనాన్ని చేసుకుని గుడివాడ బ్రదర్స్ చేసిన అయ్యప్ప స్వామి భజనలో తోటి భక్తులతో కలిసి పాల్గొన్నారు. పూజ అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించి అయ్యప్పస్వామి కృపాకటాక్షాలకు పాత్రులైనారు. అనంతరం 18 కళాశాల మహా పడిపూజ నిర్వహించిన కోలన్ శ్రీనివాస్ రెడ్డిని సన్మానించి అయ్యప్ప స్వామి దేవస్థానం తరఫున స్వామివారి జ్ఞాపికను బహుమతిగా ఇచ్చారు.



# నూతన అక్రిడిటేషన్ లను వెంటనే జారీ చేయండి:

## ఐ అండ్ పి ఆర్ కమీషనర్ కు టీయూ డబ్ల్యూ జె వినతి..

తెలుగు వెలుగు ప్రతినిధి

కాలపరిమితి ముగిసి రెండు సార్లు పొడిగించి ఇచ్చిన జర్నలిస్టుల అక్రిడిటేషన్స్ స్థానంలో నూతన అక్రిడిటేషన్స్ ను వెంటనే జారీ చేయాలని సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమీషనర్ హరీష్ ను తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం నాయకులు సచివాలయంలో కలిసి వినతి పత్రం ఇచ్చారు.యూనియన్ అధ్యక్షులు అల్లం నారాయణ సూచన మేరకు రాష్ట్ర కమిటీ నాయకులు కమిషనర్ ను కలిసి ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి విధిగా జారీచేసే అక్రిడిటేషన్ కార్డుల జారీ విషయంలో గత ఆరు నెలలుగా జరుగుతున్న జాప్యాన్ని కమిషనర్ దృష్టికి ఈ సందర్భంగా తీసుకొచ్చారు.నిజానికి ఆరు మాసాల క్రితమే గతంలో జారీచేసిన కార్డుల పరిమితి ముగిసిన నేపథ్యంలో నూతన కార్డులను జారీ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని.కానీ వివిధ కారణాల రీత్యా దానిని ఇప్పటికే రెండు దఫాలుగా వాయిదా వేసి పొడిగించడం జరిగిందని వివరించారు.తద్వారా ప్రతి మూడు మాసాలకు ఒకసారి బస్సు పాస్ రెన్యువల్ చేసుకోవటం,కార్డులపై స్టిక్కర్ అంటించుకోవడం జర్నలిస్టులకు ఒక ప్రహసనంగా మారిందని కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు.ఈ మధ్యకాలంలో 239 జీవో కు సంబంధించి,నూతన మార్గదర్శకాలను రూపొందించడానికి గాను ఒక కమిటీని వేశారు కాబట్టి.ఈ కమిటీ నివేదికను సత్వరమే ఇవ్వాలని కోరారు.సంబంధిత శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర,జిల్లాస్థాయిలో నూతన అక్రిడిటేషన్ కమిటీలను ఏర్పాటు చేయాలని,తద్వారా నూతన కార్డులను జారీచేయాలని ఐ అండ్ పి ఆర్ కమీషనర్ ను తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు సంఘంగా కోరడం జరిగింది.త్వరలోనే విధి విధానాల కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేసి నూతన కార్డులను జారీ చేస్తామని ఈ సందర్భంగా కమిషనర్ తెలిపారు.కమిషనర్ ను కలిసిన వారిలో యూనియన్ ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్,ఉపాధ్యక్షులు రమేష్ హజారీ,టెంజు ప్రధాన కార్యదర్శి ఎ.రమణ కుమార్, కోశాధికారిపి.యోగనంద్,ఐ జే యు జాతీయ కార్యవర్గ సభ్యుడు అవ్వారి భాస్కర్ లు ఉన్నారు.



# కాంగ్రెస్ హయంలోనే సమస్యలకు పరిష్కారం :

## ప్రజలను మోసం చేస్తే పతనమైపోతారు: ఎమ్మెల్యే వివేకానంద్ ఏమి అభివృద్ధి చేశాడో చెప్పాలి.. మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్..

తెలుగు వెలుగు ప్రతినిధి

కాంగ్రెస్ హయంలోనే సమస్యలకు పరిష్కారమని,ప్రజలను మోసం చేసే ఏ నాయకుడికైనా పతనం తప్పదని మూడు పర్యాయాలు హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గెలిచిన వివేకానంద్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని ఏమి అభివృద్ధి చేశారో చెప్పాలని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ప్రశ్నించారు.జగద్గిరిగుట్ట డివిజన్ శివనగర్ 'ఏ'కాలనీవాసుల ఆహ్వానం మేరకు ఆదివారం ఆయన కాలనిలో పర్యటించారు.భూగర్భ డ్రైనేజీ వేయటంతో కాలనీలో రోడ్లు అస్తవ్యస్తంగా మారడంతో ఇటీవల కాలనీ వాసులు మాజీ ఎమ్మెల్యే కూన దృష్టికి తీసుకెళ్లారు.వెంటనే స్పందించిన ఆయన ఐటి,జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు,కూకట్పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ లతో మాట్లాడి సిసి రోడ్ల నిమిత్తం రూ.62 లక్షల 40 వేలు మంజూరు చేయించారు.ఈ సందర్భంగా కూన మాట్లాడుతూ గత పదేళ్లుగా ఎమ్మెల్యే మాయ మాటలు చెప్తూ ప్రజల్ని మోసం చేస్తూ పబ్బం గడుపుకుంటున్నాడని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు.గత ఎన్నికల్లో కొన్ని కుల సంఘాలకు,చెరువులు,కుంటల్లో,కమిటీ హాళ్లకు స్థలాలు ఇచ్చి అన్ని వర్గాల వారిని మోసం చేశారన్నారు.ఎమ్మెల్యే చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పి కొట్టాలని ప్రజలకు సూచించారు.రాష్ట్ర



ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో పెండింగ్ లో ఉన్న సమస్యలన్నీ పరిష్కారమవుతాయని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు రాజేశం గౌడ్, నాగరాజు గౌడ్,వెంకటేశ్వర్ రెడ్డి,ధర్మారావు,ఐఎన్టియుసి రాష్ట్ర నాయకులు గూడ ఐలయ్య గౌడ్,భాస్కర్ రెడ్డి,హజార్,టీజీ నాయుడు,ఎల్లన్న,మొవ్వ రవికిరణ్, నరేష్ గౌడ్,శ్రీకాంత్, కుకురంచౌదరి,హుస్సేన్, అభిలాష్,రాము,సరస్వతి, శాంత కాలనీ వాసులు పాల్గొన్నారు..

# పేద ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి:

## ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పార్శి ప్రకాష్ గుప్తా..

తెలుగు వెలుగు ప్రతినిధి

ఉచిత వైద్య శిబిరాలను పేద ప్రజలు వినియోగించుకోవాలని జగద్గిరిగుట్ట ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పార్శి ప్రకాష్ గుప్తా అన్నారు.ఆదివారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి ఆర్యవైశ్య సంఘం భవనంలో బండారు హాస్పిటల్ కార్డియాక్ మల్టీ స్పెషాలిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని బండారు ఆసుపత్రి వైద్య బృందం,సంఘ సభ్యులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతాల్లో కార్డియాలజి సంబంధిత శిబిరాన్ని ఏర్పాటు చేసిన ఆస్పత్రి నిర్వాహకులను ఆయన అభినందించారు.ప్రముఖ గుండె వైద్య నిపుణులు గోల్డ్ మేడలిస్ట్ డాక్టర్ బండారు సుశ్రుత్ కుమార్ నేతృత్వంలో వైద్య సేవలు అందించారు.ఈ శిబిరంలో సుమారు 65 మందికి బిపి,షుగర్,ఈసీజీ,రక్త పరీక్షలు చేశారు.ఈ కార్యక్రమంలో సంఘ సేవకులు బండారు చిట్ ఫండ్ అధినేత,ఆస్పత్రి డైరెక్టర్ లు బండారు శ్రీనివాస్ గుప్తా,బండారు రవీనా,సంఘం ప్రధాన కార్యదర్శి తేరాల శ్రీనివాస్ గుప్తా,సభ్యులు గోలి రాజయ్య గుప్తా,చంద్రశేఖర్ గుప్తా,సిబ్బంది శివ,భార్గవి, సోని,తదితరులు పాల్గొన్నారు..




# నాయి బ్రాహ్మణులకు ఉచితంగా కరెంటును ప్రభుత్వం అందించాలి...

## కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

తెలుగు వెలుగు ప్రతినిధి

కులవృత్తిని జీవనాధారంగా సాగిస్తున్న నాయి బ్రాహ్మణుల షాపులకు ఉచిత కరెంటును ప్రభుత్వం ఇవ్వని పక్షంలో నాయి బ్రాహ్మణుల తరపున పోరాడుతామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. మంగళవారం నాడు ఇందిరా పార్క్ వద్ద నాయి బ్రాహ్మణుల సమస్యల కొరకై ధర్నా కార్యక్రమం చేపట్టనున్న సందర్భాన్ని పురస్కరించుకొని మేడ్చల్ జిల్లా నాయి బ్రాహ్మణుల సంఘం అధ్యక్షుడు నర్సింలు ఆధ్వర్యంలో సంఘ సభ్యులు అందరూ ఎమ్మెల్యే నివాసం వద్ద మాధవరం కృష్ణారావును కలిసి తమ సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. కెసిఆర్ ప్రభుత్వం హయాంలో సెలూనులకు కరెంటు ని ఉచితంగా ఇస్తే ఈ ప్రభుత్వం బిల్లులు కట్టాలని ఇబ్బందులు పెడుతున్నారని వారి సమస్యలను విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. సెలూన్ షాపులకు కచ్చితంగా ఉచిత కరెంటు ఇవ్వాలని అదేవిధంగా నాయి బ్రాహ్మణులు కాకుండా ఇతర కులాల వారు పెట్టే హైటెక్ సెలూన్ ప్రభుత్వం ప్రోత్సహించొద్దని నాయి బ్రాహ్మణుల కులవృత్తి చేసుకునే వారే సెలూన్ షాపులు పెట్టే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే మాధవరం డిమాండ్ చేశారు.



# రథం టాటా జ్ఞాపకార్థం అవార్డును అందుకున్న అట్లూరి దీపక్ ...

తెలుగు వెలుగు ప్రతినిధి

రతన్ టాటా జ్ఞాపకార్థం ఏఫిల్ లైఫ్ ఆర్ట్స్ క్రాఫ్ట్స్ అండ్ కల్చరల్ సొసైటీ వారు ప్రదానం చేసిన అవార్డును అట్లూరి దీపక్ అందుకున్నారు. ఈ సందర్భంగా తన శ్రేయోభిలాషులతో ఆ సంతోషాన్ని పంచుకున్నారు.ఆదివారం జె ఎన్ టి యు అన్న ఎన్ టి ఆర్ విగ్రహం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ విశ్లేషకులు అడుసుమిల్లి శ్రీనివాస్ రావు, అప్పసాని రాజేష్, ముప్పా అంకమ్మ రావు, అభిమానులు మదన్ మోహన్, హరేంద్ర, ఆర్ కె చౌదరి, పొట్లూరి రామక్రిష్ణ, పొట్లూరి రాజేష్, రాజేష్ సౌడోజు, వినయ్ చావా, అట్లూరి ప్రవీణ్, బత్తుల మణిదీప్, మత్స మురళీక్రిష్ణ, పవన్ మార్ని, కొమ్మి మహేష్, చావా శ్రీరాం, గోనేపూడి వెంకటక్రిష్ణ, పెద్ది అఖిల్ తదితరులు పాల్గొన్నారు.



# కామ్రేడ్ బాలమల్లేష్ మృతి పార్టీకి తీరని లోటు:

## సిపిఐ కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి ఉమామహేష్..

తెలుగు వెలుగు ప్రతినిధి

సిపిఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ బాలమల్లేష్ ఆకస్మికంగా గుండె పోటుతో మృతి చెందడం పార్టీకి,ప్రజా ఉద్యమాలకు తీరనీలోటని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కార్యదర్శి ఉమామహేష్,సిపిఐ రాష్ట్ర నాయకులు ఏసురత్నం లు విచారం వ్యక్తం చేశారు.ఆయన స్ఫూర్తిని కొనసాగించాలని కోరుతూ కుత్బుల్లాపూర్ సిపిఐ ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట సిపిఐ కార్యాలయ ప్రాంగణంలో సిపిఐ శ్రేణులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి ఇప్పటి వరకు కమ్యూనిస్టు పార్టీలో కీలక భూమిక పోషించిన కామ్రేడ్ బాల మల్లేష్ లేడనే వార్తలు జీర్ణించుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు స్వామి,హరినాథ్ రావు,యువజన సమాఖ్య కార్యదర్శి వెంకటేష్,మహిళా సమాఖ్య అధ్యక్షురాలు హైమవతి,ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఆకుబత్తిని ప్రవీణ్,అధ్యక్షులు భాస్కర్, ఉపాధ్యక్షుడు రాములు,సిపిఐ శాఖ కార్యదర్శి సహదేవ్ రెడ్డి,నాయకులు రవి,రాము,ఇమామ్,చంద్రయ్య,కనకయ్య,సుంకిరెడ్డి,చారీ లు పాల్గొన్నారు..



# రాష్ట్రంలో అస్థవ్యస్తంగా విద్య వ్యవస్థ... బి ఆర్ ఎస్ వి నేత యశ్వంత్

తెలుగు వెలుగు ప్రతినిధి

మాజీ మంత్రి బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ ఆదేశాల మేరకు రాష్ట్రంలో దగాకోరు కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యార్థులు ప్రాణాలతో చెలగాటం ఆడుతూ విద్య వ్యవస్థని, విద్యార్థుల జీవితాలను ఆగం చేస్తున్న నేపథ్యంలో విద్యార్థుల రక్షణ కొరకు వి ఆర్ ఎస్ వి గురుకుల బాట కార్యక్రమాన్ని మొదలు పెట్టడం జరిగింది..ఇందులో భాగంగా సోమవారం మేడ్చల్ జిల్లాలోని కుత్బుల్లాపూర్, హైదర్ నగర్, శేరిలింగంపల్లి గురుకుల స్కూలను సందర్శించడం జరిగింది...సందర్శనలో కుళ్లిన కూరగాయలు, తాగు నీటి సమస్యలు, డైట్ చార్జీల పెండింగ్లు, స్టాఫ్ కొరత వంటి విషయాలను మేడ్చల్ జిల్లా ఇన్చార్జి వి.అశ్వంత్ కుమార్ తెలుసుకున్నారు.




# విద్యార్థులకు కంప్యూటర్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కృష్ణారావు...

తెలుగు వెలుగు ప్రతినిధి

కూకట్ పల్లి నియోజక వర్గంలోని ఓల్డ్ బోయిన్పల్లి హస్మత్ పెట్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ సిర్రస్ ల్యాబ్స్ సంస్థ సహకారంతో ఉచితంగా ఎనిమిది కంప్యూటర్లను పంపిణీ చేశారు.పాఠశాలలో ఏర్పాటుచేసిన కంప్యూటర్ ల్యాబ్ ను స్థానిక కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ తో కలిసి కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకోవాలని సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్న ముఖ్య ఉద్దేశంతో విద్యార్థులకు కంప్యూటర్లు అందిస్తున్నట్లు తెలిపారు. 2024బి25 లో పదవ తరగతి పరీక్ష రాసే విద్యార్థులు 10 గ్రేడ్ పాయింట్లతో పూర్తిస్థాయిలో ఉత్తీర్ణత సాధిస్తే ఒక్కో విద్యార్థిని లక్ష రూపాయల చొప్పున ఇస్తానని ప్రకటించారు. విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం అందించాలన్న ముఖ్య లక్ష్యంతో ముందుకు వస్తున్న బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ మరియు సిర్రస్ ల్యాబ్స్ సంస్థను కృష్ణా పొడిశెట్టి, వెంకటేష్, ప్రేమ్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల స్థితిగతులను మెరుగుపరిచి వారికి ప్రైవేటు పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు., కార్పొరేటర్ ముద్దము నరసింహ యాదవ్, నరేందర్ గౌడ్, ఎజాజ్ బాయి, జంగయ్య, మక్కల నర్సింగ్, ఇర్ఫాన్, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.



# బాలనగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రజా పాలన విజయోత్సవ సన్నాక సమావేశం...

**తెలుగు వెలుగు ప్రతినిధి**

ప్రజా పాలన విజయోత్సవ సన్నాహక సమావేశం సందర్భంగా సోమవారం బాలనగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ కాల్వ సుజాత జిల్లా అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి, ఇన్చార్జ్ బండి రమేష్ తదితరులు పాల్గొన్నారు.ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని టిఆర్ఎస్ తప్పుడు ప్రచారాన్ని కాంగ్రెస్ కార్యకర్తలు తిప్పి కొట్టాలని కూకట్పల్లి నియోజకవర్గ కోఆర్డినేటర్, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా ప్రజాపాలన విజయోత్సవ సన్నాహక సమావేశం నిర్వహించ తలపెట్టిన విషయం తెలిసిందేనని ఈ మేరకు సోమవారం కూకట్పల్లి నియోజకవర్గ పరిధిలోని బాలనగర్ పార్టీకార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రమేష్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సుజాత మాట్లాడుతూ గత పది ఏళ్లలో టిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని దోచుకుతిన్నదని ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిందని ఆమె ధ్వజమెత్తారు. వాళ్ళు చేసిన రూ ఎనిమిది లక్షల కోట్ల అప్పుల కారణంగా ప్రతినెల కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 7వేల కోట్లు వడ్డీ చెల్లించాల్సి వస్తుందన్నారు ప్రస్తుతం టిఆర్ఎస్ పరిస్థితి సెలైన్ ఎక్కించాల్సిన స్థితిలో ఉందన్నారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన అన్ని హామీలను నెరవేరుస్తుందన్నారు. తాగుబోతు కెసిఆర్ ఇచ్చిన ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. సమావేశంలో పాల్గొన్న మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను సైతం చెప్పుకోలేక పోతుందన్నారు రూ 21 వేల కోట్ల రైతు రుణమాఫీని చేసిన ప్రభుత్వం దేశంలోనే ఎక్కడా లేదన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ఔటర్ రింగ్ రోడ్డును చివరికి బస్టాండ్లను అమ్మి పాలన సాగించే స్థితికి దిగజారి పోయిందన్నారు. అప్పుల రాష్ట్రాన్ని సీఎం రేవంత్ రెడ్డి మళ్లీ గాడిలో పెడుతున్నారన్నారు. పేద విద్యార్థులను అడ్డం పెట్టుకొని టిఆర్ఎస్ కు అమ్ముడుపోయిన ఐపీఎస్ ప్రవీణ్ కుమార్ దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేయాలని చూస్తే తగిన శాస్తి చేస్తామని హరివర్ధన్ రెడ్డి హెచ్చరించారు. నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రమేష్ మాట్లాడుతూ పేదలకు అండగా కాంగ్రెస్ జెండా ఉంటుందని పదేళ్లు రాష్ట్రంలో అధికారంలో లేకపోయినా ప్రాణాలు వడ్డీ మరి పోరాటం చేసిన కాంగ్రెస్ కార్యకర్తలను పార్టీ ఎప్పుడూ గుర్తుంచుకుంటుందని వారికి సముచిత స్థానం లభిస్తుందన్నారు. రానున్న జిహెచ్ఎంసి ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ప్రతి కార్యకర్త పోరాడాలన్నారు. నియోజకవర్గంలోని అన్ని కార్పొరేటర్ సీట్లను గెలుస్తామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనపై టిఆర్ఎస్ చేసే సోషల్ మీడియా తప్పుడు ప్రచారాన్ని అడ్డుకోవాలని సూచించారు. గత ప్రభుత్వంలో చేసిన బిల్లులకు పనులకు అభివృద్ధి పనులకు ఆరోగ్యశ్రీ బిల్లులకు డబ్బులు చెల్లించలేని పరిస్థితి నెలకొంది అన్నారు. కెసిఆర్ పేద ప్రజలను కేవలం ఓటు బ్యాంకు గానే చూశారని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వలేదని దళితుడిని ముఖ్యమంత్రిని చేయలేదని యువతకు ఉద్యోగాలు ఇవ్వలేదని రమేష్ దశమెత్తారు. కాంగ్రెస్ పాలనపై చార్జిషీట్ వేస్తామని చెప్పిన కిషన్ రెడ్డి వ్యాఖ్యలపై ఆయన మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే ప్రతి వ్యక్తి అకౌంట్లో 15 లక్షలు ఇస్తామని ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన బిజెపి పై ముందుగా చార్జి షీట్ వేయాలని రమేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి సత్యం శ్రీరంగం,ఏ, బి బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి ,తూము వేణు,మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ,మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, గోపిశెట్టి రఘు, డివిజన్ అధ్యక్షులు డివిజన్ అధ్యక్షురాలు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న

## ఎమ్మెల్యే కెపి.వివేకానంద్..

**తెలుగు వెలుగు ప్రతినిధి**

కొంపల్లి మున్సిపాలిటీ పరిధి అపర్ణ పామ్ గ్రో నందుగల అయ్యప్ప స్వామి దేవాలయంలో నిర్వహించిన పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పాల్గొని హరిహర సుతుడు అయ్యప్పకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్,కార్పొరేటర్ జంధా కుమార్ స్థానికులు తదితరులు పాల్గొన్నారు..



# అయ్యప్ప స్వామి మహా పడిపూజలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్..

**తెలుగు వెలుగు ప్రతినిధి**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని దుండిగల్ మున్సిపల్ పరిధిలో డి.పోచంపల్లి గ్రామంలో సంతోష్ గుప్తా ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ ఘనంగా జరిగినది.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శ్రీ కూన శ్రీశైలం గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.అయ్యప్ప స్వాములు పాడిన భక్తి,భజన గీతాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ ఎం.రాము గౌడ్,డి.పోచంపల్లి మాజీ సర్పంచ్,ఎక్స్ ఎంపీటీసీ శ్రీమతి రమా మాధవ రెడ్డి,నరేందర్ రెడ్డి,తిరుపతి రెడ్డి,సాయి యాదవ్,మహేందర్ ముదిరాజ్,లింగారెడ్డి,అయ్యప్ప స్వాములు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..



# ముఖ్యమంత్రి సహాయనిధి నీరు పేదలకు గొప్పవరం:

## నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి..

**తెలుగు వెలుగు ప్రతినిధి**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజురైన బాధితులకు రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 60,000/- , ల సీఎం సహాయనిధి నుండి (సీ.ఎం.ఆర్.ఫ్ ) ని మంజూరి చేయించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి. 126,132 డివిజన్ల లోని చెందిన వాసులు దేవర నర్సింహా,కానరామ్ లకు రూ 60,000/- ( ఆరవై వేల రూపాయలు ) సి.యం.ఆర్.ఫ్ -మంజూరి పత్రాలను (చెక్కులు) అందజేశారు.అనంతరం హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన వారందరూ ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని,పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో దులపల్లి పాక్స్ చైర్మన్ గరిష్యే రాజు,డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్,జేమ్స్,కొంపల్లి మున్సిపాలిటీ పాక్స్ చైర్మన్ రాజు,మాజీ కార్పొరేటర్ పాల కృష్ణ,డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్,పందరి రావు,బైరి ప్రశాంత్ గౌడ్,గణేష్ ,సోమన్నగారి శ్రీధర్ రెడ్డి,శివ,సంతోష్ ముదిరాజ్,నాగిరెడ్డి,బాల్రెడ్డి, శ్రీనివాస్ గుప్తా,నరేందర్ రెడ్డి,పుల్లెం రాజు,అజయ్,రజాక్,బాలాజీ,నాగరాజు తదితరులు పాల్గొన్నారు..



# నిజాంపేట్ రాజీవ్ గృహ కల్పకు బస్సు సౌకర్యం కల్పించిన

## కొలన్ హన్మంత్ రెడ్డి..

**తెలుగు వెలుగు ప్రతినిధి**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ రాజీవ్ గృహ కల్ప గత 10సం బస్సు సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతు గత ప్రభుత్వంలో ఎంతో మంది నాయకులకు విజ్ఞప్తి చేసిన పట్టించుకొనే దఖలలు లేకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ని కలిసి వారి బాధలను విన్నపించుకోగా కూకట్ పల్లి డిపో మేనేజర్ తో మాట్లాడి బస్సు సౌకర్యం కలిపించించారు.ఈ సందర్బంలో కాలనీ వాసులు హన్మంత్ రెడ్డి కి ధన్యవాదంలు తెలిపారు.అనంతరం హన్మంత్ రెడ్డి మాట్లాడుతు కాంగ్రెస్ హయంలో నిర్మించిన రాజీవ్ గృహకల్ప కాలనీ కి మల్లి కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన సంబరాలలో బస్సు సౌకర్యం కలిగినందుకు ఆనందం వ్యక్తం చేసారు.అలాగే ప్రభుత్వ చౌక దారుల దుకాణం సందర్శించి గడిచిన మొదటి సంఎం లో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలన ఎలా ఉంది అని అడిగి తెలుసుకున్నారు.ప్రజలు సంతోషం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి,మైనారిటీ అధ్యక్షులు అంజద్,లక్ష్మణ్, ప్రభాకర్ రెడ్డి,రాంచందర్ నాయక్,రవి, మర్తమ్మ, కాలనీ వాసులు పాల్గొన్నారు..



# ట్రస్మా ఆధ్వర్యంలో ముగిసిన ప్రధానోపాధ్యాయుల కాన్ఫరెన్స్..

## యూ డైస్ ప్లస్ లో విద్యార్థుల వివరాలను నిర్లక్ష్యం చేయొద్దు..

**తెలుగు వెలుగు ప్రతినిధి**

తెలంగాణ గుర్తింపు పొందిన ప్రయివేట్ పాఠశాలల యాజమాన్య సంఘం (ట్రస్మా ) మేడ్చల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం హెడ్మాస్టర్ల కాన్ఫరెన్స్ జరిగింది.కుత్బుల్లాపూర్ సూరారం లోని విఐపి ఫంక్షన్ హాల్ లో ఎనర్జీ టూ సినర్జీ న్యూ డైరెక్షన్స్ 2025 అనే అంశంపై పాఠశాల యాజమాన్యం,హెడ్మాస్టర్లకు ఒక్క రోజు ప్రత్యేక శిక్షణ నిర్వహించారు.ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యు డైస్ ప్లస్ తోపాటు ఇతరత్రా ఆన్లైన్,అపార్,ఎన్ ఈ పి సమస్యలపై సమగ్రంగ అధికారులు వివరించారు.ఆన్లైన్ పనులను ఏ మాత్రం నిర్లక్ష్యం చేయొద్దని తెలిపారు.ఎప్పటికప్పుడు అప్డేట్స్ ను త్వరతగతిన పూర్తి చేయాలన్నారు.సమస్యలు ఉంటే వెంటనే సంబంధిత సిబ్బంది దృష్టికి తీసుకురావాలని కోరారు.స్టేట్ ప్లానింగ్ కో ఆర్డినేటర్ మురళి కృష్ణ,మేడ్చల్ జిల్లా అకాడమిక్ మనిటరింగ్ అధికారి చలువగాలి రవీందర్ రాజు,ఏఎచ్ పి ఎస్ రీజినల్ డైరెక్టర్ కౌశిక్ రెడ్డి,విస్బిల్టీ అఫ్ లెర్నింగ్ మెంటార్ అండ్ ట్రైనర్ రఘురామ్ లు వివిధ అంశాలపై శిక్షణ ఇచ్చారు.పలు అనుమానలను నివృత్తి చేశారు.ఈ సందర్బంగా ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎన్.రెడ్డి మాట్లాడుతూ ప్రయివేట్ యాజమాన్యాలు అప్రమత్తంగా ఉండాలన్నారు.ప్రభుత్వం తీసుకు వచ్చే నూతన ఆన్లైన్ ల అంశాలపై అవగాహన పెంచుకోవాలన్నారు.ట్రస్మా మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కే.రామేశ్వర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్,రాష్ట్ర నాయకులు రాంచంద్రర్,చింతల మల్లేష్, హన్మంతరెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి,కోశాధికారి సోమశేఖర్ గౌడ్,జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..




# దైవచింతనతో మానసిక ప్రశాంతత పెంపొందుతుంది:

## ఘనంగా సత్యనారాయణ స్వామి వ్రతం,హోమం..

## ఎమ్మెల్యే కేపి.వివేకానంద్..ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు..

**తెలుగు వెలుగు ప్రతినిధి**

దైవచింతటతోనే మానసిక ప్రశాంతను పొందుతారని కుత్బుల్లాపూర్ నియోజకవర్గంఎమ్మెల్యే కేపి.వివేకానంద్,ఎమ్మెల్సీ,బీఆర్ఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శంబిపూర్ రాజు అన్నారు.ఆదివారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలో శివ సీతారామాంజనేయ దేవస్థానంలో స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ (శివ గురుస్వామి) ఆధ్వర్యంలో నిర్వహించిన ( హోమము, సత్యనారాయణ (వ్రతం) కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, సీనియర్ నాయకులు బండి సత్యనారాయణ,కొలుకుల జైహింద్,వేణుయాదవ్,మల్లేష్ గౌడ్,పాపిరెడ్డి,విఠల్ ముదిరాజ్, నర్సింహా రెడ్డి, రవికుమార్, రఘు, శివ స్వాములు, బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు..





# సిపిఎం పార్టీ మూడవ మహాసభలను జయప్రదం చేయండి :

## మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్..

**తెలుగు వెలుగు ప్రతినిధి**

సిపిఎం పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో షాపూర్ నగర్ రైతుబజార్ నుండి ఉషోదయ టవర్స్ వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి కీలుకానీ లక్ష్మణ్ మాట్లాడుతూ పేద ప్రజల,కార్మికుల అసంఘటిత రంగాల కార్మికుల తరపున పోరాటం చేస్తున్న సిపిఎం జిల్లా మహాసభలకు జయప్రదం చేయాలని అన్నారు.కుత్బుల్లాపూర్ ప్రాంతంలో ఇల్లు లేని పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని,రెండు పడకల గదుల ఇల్లు స్థానికులకు కేటాయించాలని గతంలో పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహించి ప్రభుత్వ నిర్బంధాన్ని కూడా లెక్కచేయకుండా జైల్ల కు వెళ్లడానికి కూడా సిద్ధపడి సూరారం,గాజులరామారం, మెట్టుకానిగూడలో ఉన్న ప్రభుత్వ స్థలాలను అన్యాక్రాంతం కాకుండా ప్రజల అవసరాలకు ఉపయోగపడే విధంగా పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహించి సాధించడం జరిగిందని.ఈ ప్రాంతంలో ఉన్న భూకబ్జాదారులు నాయకుల మీద బెదిరింపులు దాడులకు కూడా వెనకాడ కుండా భూపోరాటం నిర్వహించి రాజీవ్ గృహకల్ప,ఇందిరమ్మ ఇండ్లు సాధించిన ఘనత సిపిఎం పార్టీదే అని అన్నారు.పేదల పక్షాన పోరాడే భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు పసుల అంజయ్య,రావుల స్వాతి,ఈ దేవదానం, బి.సత్యం, డి.కరుణాకర్, ఎండి.జాకీర్ హుస్సేన్,పార్టీ సీనియర్ నాయకులు పి.శంకర్, పార్టీ సభ్యులు ఆరిఫ్ బాబా,ఎస్కే. ఖలీల్, మల్లారెడ్డి, కే.శీను,యాదవ రెడ్డి,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు..




# సీఎం సహాయనిధి..ఆరోగ్య పెన్నిధి :

## ఎమ్మెల్యే కెపి.వివేకానంద్..

**తెలుగు వెలుగు ప్రతినిధి**

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సూరారం డివిజన్ కు చెందిన పి.సత్యనారాయణ తండ్రి కీ.శే.అప్పారావు గత కొంతకాలంగా ఆరోగ్యంతో బాధపడుతున్న విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రెండు లక్షల రూపాయలను మంజూరు చేయించి బాధితులకు చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేదలకు ఆరోగ్య భద్రత నిచ్చేది సీఎం సహాయనిధి అని అన్నారు..



# ఇండియా కూటమి ఎంపీల కీలక సమావేశం

## తృణమూల్ డుమ్మా

**న్యూఢిల్లీ, నవంబర్ 2తెలుగు వెలుగు:**

పార్లమెంట్ శీతాకాల సమావేశాలను అదానీ అంశం, యూపీలోని సంభల్ హింసాకాండ ఘటనలు కుదిపేస్తున్నాయి. ఈ అంశాలపై చర్చకు విపక్షాలు పట్టుపడుతుండటంతో ఉభయసభల్లో వాయిదాల పర్వం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో సోమవారం విపక్ష ఇండియా కూటమిలోని పార్టీలకు చెందిన ఎంపీలు సమావేశమయ్యారు. అయితే, ఈ కీ మీటింగ్‌ను కూటమిలో భాగంగా ఉన్న తృణమూల్ కాంగ్రెస్ దాటవేసింది. సోమవారం పార్లమెంట్ సమావేశాలు వాయిదా పడిన అనంతరం.. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఛాంబర్‌లో ఎంపీలంతా సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. ఉభయసభల్లో ఎన్డీయే ప్రభుత్వాన్ని ఎదుర్కొనే వ్యూహంపై తీవ్రంగా చర్చలు జరిపినట్లు తెలిసింది. అయితే, ఈ కీ మీటింగ్‌కు తృణమూల్ హాజరుకాకపోవడం చర్చనీయాంశంగా మారింది. ధరల పెరుగుదల, నిరుద్యోగం, నిధుల కొరత, మణిపూర్ అంశం సహా ఆరు కీలక అంశాలను మాత్రమే పార్లమెంట్‌లో లేవనెత్తాలనుకుంటున్నట్లు ఆ పార్టీ (తృణమూల్) వర్గాలు తెలిపాయి. కానీ కాంగ్రెస్ మాత్రం అదానీ వ్యవహారంపై మాత్రమే ఒత్తిడి చేయాలనుకుంటోందని.. దీంతో నేడు ఇండియా కూటమి ఫ్లోర్ లీడర్ల సమావేశానికి హాజరుకావడం లేదని ఆ పార్టీ వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియా పేర్కొంది. తమ ప్రధాన అంశాలు ఎజెండాలో లేనప్పుడు సమావేశానికి హాజరు కాబోమని తృణమూల్ నేతలు స్పష్టంగా తెలి పినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి.



# విశాఖపట్నంలో సరికొత్త దందా

## పార్శిల్ పేరుతో గంజాయి సరఫరా

**అమరావతి, నవంబర్ 2తెలుగు వెలుగు:**

విశాఖపట్నంలో మరో సరికొత్త దందా బయటపడింది. కొన్ని ముఠాలు పోలీసుల కళ్లుగప్పి గంజాయిని ఇతర రాష్ట్రాలకు తరలించేందుకు కొత్త మార్గాలను వెతుక్కుంటున్నారు. తాజాగా నగరంలో డ్రైఫ్రూట్స్ మాటున సాగుతున్న గంజాయి అక్రమ రవాణాకు బ్రేకులు వేశారు. ప్రముఖ కొరియర్ సంస్థ ద్వారా గంజాయి రవాణా చేస్తున్న ముఠా గుట్టును విశాఖపట్నం రైల్వే పోలీసులు బయటపెట్టారు. విశాఖ నుంచి ఢిల్లీకి 16 కిలోల గంజాయిని రవాణా చేస్తుండగా వికాశ్‌కుమార్ అనే వ్యక్తి రైల్వే పోలీసులు పట్టుకున్నారు. అతడ్ని ప్రశ్నించగా కీలక విషయాలు తెలిశాయి. వికాశ్ కుమార్ కుమార్ అతి తెలివితో గంజాయిని ఎవరికీ అనుమానం రాకుండా ప్యాక్ చేసి, ఆన్‌లైన్‌లో హెూం సర్వీస్ పికప్ బుక్ చేస్తున్నాడు. కొరియర్ సంస్థలు ఒకవేళ ప్యాకింగ్‌లో ఏముందని అడిగితే.. డ్రైఫ్రూట్స్ అని చెబుతుండటంతో నిజమేనని నమ్మి వారు బుక్ చేస్తున్నారు. కొద్దిరోజులుగా గుట్టుగా ఈ వ్యవహారం నడుస్తోంది. విశాఖపట్నం నుంచి పలు ప్రాంతాలకు గంజాయి రవాణా చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఈ గంజాయి అక్రమ రవాణా వెనుక ముఠా ఉన్నట్లు తెలుసుకుని దర్యాప్తు ముమ్మరం చేశారు. వికాశ్ కుమార్‌ను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. అలాగే రైల్వేస్టేషన్‌లో చేపట్టిన తనిఖీల్లో మరో ఇద్దరిని పోలీసులు అరెస్ట్ చేశారు. కేరళకు చెందిన మహ్మద్ నాదిర్‌షా దగ్గర 8 కిలోలు, బిహార్‌కు చెందిన నితీష్‌కుమార్ దగ్గర 6 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితులను కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. కొంతకాలంగా గంజాయిని రైళ్లలో తరలిస్తున్నారు. వీరు సాధారణ ప్రయాణికుల్లో లగేజి బ్యాగులతో యాత్రలకు కుటుంబ సభ్యులతో ప్రయాణిస్తున్నట్లు నమ్మిస్తున్నారు. విశాఖపట్నం నుంచి ఇతర రాష్ట్రాలకు గంజాయి తరలించేందుకు ముఠాలు రైలు మార్గాన్ని ఎంచుకోవటానికి చాలా కారణాల ఉన్నాయి. తక్కువ ఖర్చుతో పాటుగా ఎక్కువ మందిలో నిందితులను పోలీసులు గుర్తించడం కష్టంగా ఉంటుంది. రైలు మార్గంలో అయితే తప్పించుకోవడానికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయి. ఈ ముఠాలు రైలు ఎక్కిన తర్వాత కూడా చాలా తెలివిగా వ్యవహరిస్తాయి. ఆ బ్యాగులను వారున్న చోట కాకుండా తలుపు పక్కన, మరుగుదొడ్లు, సీట్ల కింద ఉంచుతారు, ఇంకొందరు ఒక బోగీలో ఉంచి మరో బోగీలో ప్రయాణిస్తారు. ఎప్పటికప్పుడు ఈ బ్యాగుల్ని గమనిస్తూనే ఉంటారు. పోలీసులు కూడా రైల్వే స్టేషన్‌లలో తనిఖీలను ముమ్మరం చేశారు.



# డివైడర్ నుంచి జంప్ చేసిన కారు

**అహ్మదాబాద్, నవంబర్ 2తెలుగు వెలుగు:**

మద్యం మత్తులో ఉన్న డ్రైవర్ నిర్లక్ష్యంగా కారు డ్రైవ్ చేశాడు. ఆటోను తప్పించబోయి వేగంగా డివైడర్‌ను ఢీకొట్టాడు. దీంతో గాల్లోకి లేచిన ఆ కారు అవతల రోడ్డులోకి జంప్ చేసింది. ఎదురుగా వస్తున్న స్కూటర్‌ను ఢీకొట్టింది. దానిపై వెళ్తున్న ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే చనిపోయారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఈ సంఘటన జరిగింది. ఆదివారం అర్ధరాత్రి వేళ నరోడా-దేహ్‌గామ్ రోడ్డులో హ్యుందాయ్ క్రెటా కారు వేగంగా ప్రయాణించింది. ముందున్న ఆటోను ఓవర్ టేక్ చేసేందుకు కారు డ్రైవర్ ప్రయత్నించాడు. కాగా, ఆ కారు అదుపుతప్పింది. డివైడర్ పైనుంచి దూకి అవతల రోడ్డులోకి వెళ్లింది. కొన్ని సెకన్లు గాలిలో ఉన్న ఆ కారు ఎదురుగా వస్తున్న స్కూటర్‌ను ఢీకొట్టింది. దానిపై ప్రయాణించిన ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడి మరణించారు. మరోవైపు ఇది చూసి స్థానికులు షాక్ అయ్యారు. వెంటనే కారు వద్దకు వెళ్లారు. కారును ర్యాష్‌గా డ్రైవ్ చేసిన డ్రైవర్ గోపాల్ పటేల్‌ను పట్టుకుని కొట్టారు. ఈ ప్రమాదం గురించి తెలిసి అక్కడకు చేరుకున్న పోలీసులకు అతడ్ని అప్పగించారు. కాగా, కారు డ్రైవర్ గోపాల్ మద్యం మత్తులో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. అతడ్ని అరెస్ట్ చేశారు. పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతులను 26 ఏళ్ల అమిత్ రాథోడ్, 27 ఏళ్ల విశాల్ రాథోడ్‌గా గుర్తించారు. మరోవైపు ఆ ప్రాంతంలోని సీసీటీవీలో రికార్డైన ఈ సంఘటనకు సంబంధించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.



# రేవంత్ రెడ్డి ఏడాది పాలన!

**తెలుగు వెలుగు ప్రతినిధి**

తెలంగాణ రెండవ ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్ రెడ్డి ఏడాది పదవీకాలాన్ని పూర్తిచేసుకుంటున్నారు. అనేక ప్రచారాలు, ఒత్తిళ్ల మధ్య కాంగ్రెస్ పార్టీ నుంచి ఒక ఏడాది పాటు ముఖ్యమంత్రిగా బాధ్యతలను పూర్తిచేయడమనేది పెద్ద విషయమే. అయితే ఈ ఏడాదిలో ఆయన ఏం సాధించారో చూడటం కూడా అవసరమే.వై ఎస్ రాజశేఖర్ రెడ్డి లా రేవంత్ రెడ్డి జీన్స్ లో కాంగ్రెస్ రక్తమున్న నాయకుడు కూడా కాదు. భారతీయ జనతా పార్టీ మూలాలతో, తెలుగుదేశం పార్టీ శిక్షణలో రాటుదేలి ఎదిగిన నాయకుడు! అలాంటి రేవంత్ రెడ్డి కొన్ని తరాలుగా కాంగ్రెసు పార్టీనే నమ్ముకుని ఉన్న నాయకులందరినీ బైపాస్ చేసి ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్ఠించగలిగారంటే.. అది కేవలం ఆయన కష్టార్జితం. శ్రమ ఫలం.రేవంత్ రెడ్డి దూకుడు, కష్టనష్టాలకు వెరవని తత్వం ఇవన్నీ కలిపి ఆయనను రేసులో ముందంజలో ఉంచి ముఖ్యమంత్రి అయ్యేలా చేశాయి. సీఎం పదవికి తాను ఎంపిక కావడానికి దారి తీసిన కారణాలు, పార్టీ అధిష్ఠానాన్ని ఇంప్రెస్ చేసిన అర్హతలు ఏవైనా కావొచ్చు గాక.. ఎన్నయినా ఉండవచ్చు గాక.. పదవిలో కలకాలం కొనసాగడానికి అవి చాలవు అనే సంగతి రేవంత్ కు చాలా బాగా తెలుసు. అందుకే సీఎం అయ్యేదాకా ఒక తీరు .. అయిన తర్వాత మరో తీరు అన్నట్టుగా ఆయన తన పనితీరును నిర్దేశిరచుకున్నారు.'ఆరు గ్యారంటీలు' అనే జనాకర్షక హామీలతో కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకువచ్చిన రేవంత్ రెడ్డి.. పగ్గాలు చేపట్టిన వెంటనే రెండింటిని నెరవేర్చారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించారు. ఆరోగ్య శ్రీ బీమా లిమిట్ ను పది లక్షల రూపాయలకు పెంచారు. సర్వత్రా జనామోదం పొందిన నిర్ణయాలు అవి. ముఖ్యమంత్రి పదవిలోకి వచ్చిన తర్వాత తీసుకుంటున్న నిర్ణయాలు, అనుసరిస్తున్న విధానాలు, దూకుడు విషయంలో సహచరులు నోరెత్తలేక మౌనంగా ఉండి పోయే పరిస్థితిని సృష్టించాలని రేవంత్ రెడ్డి ముందుగానే ఒక స్థిరాభిప్రాయానికి వచ్చినట్లుగా కనిపిస్తోంది. ఆయన పనితీరు దానికి తగ్గట్టుగానే ఉంది.దానికి తగ్గట్లుగానే ఆయన పని చేసుకుంటూ పోతున్నారు. పార్టీలో సీనియర్ సహచరులలో అసంతృప్తి రాకుండా తనకు చేతనైన చర్యలు తీసుకుంటున్నారు. డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను ఎన్నికల ఫలితాల సమయంలోనే డిప్యూటీ ముఖ్యమంత్రిగా కూర్చుండబెట్టారు. అప్పటి వరకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు నివాసం గా ఉన్న భవంతిని, తన జమానాలో డిప్యూటీ అయిన భట్టికి కేటాయించారు. అంతేకాదు, అన్ని ప్రభుత్వ కార్యక్రమాలలో ముఖ్యమంత్రితో సమానంగా భట్టివిక్రమార్కకు ప్రాధాన్యం ఇస్తూ వచ్చారు. చివరికి ప్రభుత్వ కార్యాలయాల్లో ఏర్పాటు చేసే ఫోటోల విషయంలో కూడా ముఖ్యమంత్రితో సమానంగా భక్తి విక్రమార్క ఫోటోలు కూడా పెట్టిస్తూ ఆయనను సంతృప్తి పరిచారు.పరిపాలన పరంగా తన ముద్ర చూపించుకోవడం లక్ష్యంగా, తాను మాత్రమే చేయగలిగిన శైలి పనులు ఇవి అనిపించేంత దూకుడుగా ఆయన నిర్ణయాలు తీసుకోవడం ప్రారంభించారు. తెలంగాణ చరిత్రలోనే హైడ్రా కూల్చివేతలు ప్రత్యేక అధ్యాయం! నీటి వనరులను, సరస్సులు, కాలువలను కాపాడడానికి చాలా మొండి ధైర్యంతో హైడ్రా ఆలోచనకు రేవంత్ రూపకల్పన చేశారని చెప్పాలి. అన్ని రకాలుగానూ.. ఇంతటి వైభవోపేతమైన భాగ్యనగరం.. వర్షాకాలంలో దుర్భర జీవితానికి ఆలవాలం అవుతున్నదంటే.. నీటివనరులు శాశ్వత దురాక్రమణలకు గురై ఉండడమే అనే కఠోరసత్యాన్ని సీరియస్ గా పట్టించుకున్న ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.నీటి వనరుల ఆక్రమణల విషయంలో ఎంతటి వారి ఆస్తులైనా సరే, ఎంత విలువైన నిర్మాణాలు అయినా సరే.. వెనక్కు తగ్గేది లేదని.. సమూలంగా నేలమట్టం చేసేయడమే అని ఆయన పలు సందర్భాల్లో నిరూపించుకుని ముందుకు సాగారు. అలాగని, రేవంత్ రెడ్డి



పరిపాలనలో లోపాలు లేవని చెప్పలేం. సకాలంలో రైతుబంధు నిధులు ఇవ్వకపోగా రుణమాఫీ చేస్తానని ప్రకటించిన హామీ ఇవాళ్టి దాకా పూర్తి స్థాయిలో అమలు కాలేదు. హైడ్రా కూల్చివేతల విషయంలో చిన్న చిన్న అవాంతరాలు ఎదురవుతూనే ఉన్నాయి. మూసీ నది ప్రక్షాళన విషయంలో పేదల ఇళ్లు కూల్చి వేయడం అనేది పెద్ద రాద్ధాంతంగా మారిపోయింది.మూసీ నదిని ప్రక్షాళన చేయడం ఆ ప్రాంతం మొత్తానికి పూర్వవైభవం తీసుకురావడం అనేది అతి పెద్ద బృహత్కార్యం. ఇలాంటి కార్యాన్ని తలపెట్టినప్పుడు అవాంతరాలు రావడం సహజం. రాజకీయ అభ్యంతరాలను పట్టించుకోకుండా ప్రజలకు మంచి చేస్తున్నానా లేదా, అలాగే తన నిర్ణయం వలన ఎన్ని పేద కుటుంబాలు పూర్తిగా ఛిద్రమవుతాయి అందుకు తన ప్రభుత్వం చూపగలిగిన పరిష్కారం ఏమిటి? ఇలాంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. పేదలకు ఎలాంటి అన్యాయం జరగకుండా వారి ఉపాధులు ఏమాత్రం దెబ్బ తినకుండా వారు అదనపు ఇబ్బందులు పడకుండా తన ఆత్మ సాక్షికి తెలిసేలాగా పరిష్కారాలను చూపగలిగారా లేదా అనేది ముఖ్యం. ఆ విషయంలో రేవంత్ రెడ్డి ఇంకా పూర్తిగా దృష్టి సారించినట్లుగా అనిపించడం లేదు మరోవైపు, సీఎం మార్పు బూచీనా చూపిస్తే రేవంత్ రెడ్డి ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయడానికి, ఆయనలో ఒకరకమైన భయాన్ని రేకెత్తించడానికి ప్రతిపక్షాలు తమ శక్తివంచన లేకుండా పనిచేస్తూనే ఉన్నాయి. కేటీఆర్, కిషన్ రెడ్డి వంటి విపక్ష నాయకులు ఇప్పటికి కొన్ని వందల సార్లు.. రేవంత్ రెడ్డి పదవి త్వరలోనే పోతుందని చెబుతూ వచ్చారు. కానీ వారి అలాంటి మైండ్ గేమ్ కు రేవంత్ ఏ మాత్రం లొంగలేదు. మరింత దూకుడుగా, మరింత ఆత్మవిశ్వాసంతో, మరింత ఘనంగా అడుగులు వేస్తున్నారు. అవినీతి మరకలు తనకు అంటకుండా చూసుకుంటున్నారు. ఎక్కడ నెగ్గాలో కాదు.. ఎక్కడ తగ్గాలో తెలియడం గొప్ప అనే సిద్ధాంతాన్ని ఆయన కూడా పాటిస్తున్నారు. ప్రజాందోళనల్ని ఆయన గౌరవిస్తున్నారు. ఒక రాజకీయ నాయకుడికి ఇది చాలా ముఖ్యమైన లక్షణంగా ఉండాలి. చాలా మంది ప్రజాందోళనల్ని గుర్తించకుండా, గౌరవించకుండా.. తమ భవిష్యత్తును తామే నాశనం చేసుకుంటూ ఉంటారు. రేవంత్ రెడ్డి అలాంటి తప్పులు అంతగా చేయడం లేదు.ఒక పార్టీ అధికారంలోకి వస్తే.. తొలి ఏడాదిలోనే మేనిఫెస్టో మొత్తం పూర్తిచేసేస్తుందని, చేసేయాలని ఎవ్వరూ ఆశించరు. కానీ హామీల గురించి ప్రతిపక్షాలు ప్రతినిత్యం గోలచేస్తూనే ఉన్నాయి. రేవంత్ అన్ని హామీలకు డెడ్ లైన్ల సహా ఒక కార్యచరణ ప్రణాళిక ప్రకటిస్తే.. ప్రతిపక్షాల నోర్లకు తాళాలు పడతాయి. ఆయన ఇలాంటి జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంది.

# బీజేపీ నుంచి షిండే, అజిత్ ల ఎగ్జిట్ ఎన్నడు?

**తెలుగు వెలుగు ప్రతినిధి**

మహారాష్ట్ర అసెంబ్లీలో మొత్తం స్థానాలు 288. కనీస మెజారిటీ 145. ప్రస్తుతం బీజేపీకి సొంతంగా 132 మంది ఎమ్మెల్యేల బలం ఉంది. శివసేన (షిండే) పార్టీ తరఫున గెలిచన వారి సంఖ్య 57. ఎన్సీపీ (అజిత్) పార్టీ తరఫున 41 మంది గెలిచారు. ప్రస్తుతం బీజేపీ ఫార్ములా ప్రకారం.. సీఎం సీటు బీజేపీ నేతకు, షిండే, అజిత్ లకు డిప్యూటీ సీఎం పదవులు అని అంటున్నారు. మొన్నటి వరకూ షిండేకు డిప్యూటీగా ఉన్న దేవేంద్ర ఫడ్నవీస్ సీఎం అవటం దాదాపు ఖాయమైంది. గతంలో తను సీఎంగా వ్యవహరించినప్పటికీ ఫడ్నవీస్ అవసరార్థం ఆ తర్వాత షిండేకు డిప్యూటీగా చేశాడు కాబట్టి, ఇప్పుడు షిండే ఆయనకు డిప్యూటీగా చేయడంలో పెద్ద ఘోరం ఏమీ లేదనేది బీజేపీ థియరీ. ఇక రెండవ డిప్యూటీ సీఎం పాత్రను అజిత్ పవార్ మరోసారి పోషిస్తాడు. అజిత్‌కు ఈ సర్దుమాటు సరే.. కానీ షిండే లోనే అసంతృప్తి ఉంది. మోడీ, షాలు ఏది చెబితే అది అని అంటున్నారాయన. కానీ శివసేనను చీల్చుకొచ్చినప్పుడు తనను సీఎంగా చేశారు కాబట్టి, ఇప్పుడు కూడా తననే సీఎంగా చేయాలనే డిమాండ్ ఆయన వైపు నుంచి వినిపించింది. ఇలాంటి డిమాండ్ చేసినందుకే కదా.. ఉద్ధవ్ ఠాక్రేని బీజేపీ దెబ్బతీసిన విషయం షిండేకు తెలియనిది కాదు!రాజీ పడటం మినహా షిండేకు మరో మార్గం లేదు. ఆయన ఆ మాత్రం లౌక్యం తెలియనివాడూ కాదు. అయితే సీఎం హోదాలో ఉన్నప్పుడే షిండే పలు సార్లు అలిగాడు. తనను సీఎంగా కూర్చోబెట్టి మొత్తం బీజేపీ వాళ్లు ఆడుకుంటున్నారనే ఆక్రోశం ఆయనలో గతంలోనూ ధ్వనించింది. ఒక దశలో ఆయన అలిగి వెళ్లిపోయారనే ప్రచారమూ జరిగింది. సీఎంగా తను ఉండగా.. కేబినెట్ గురించి అయినా, మరో విషయంలో అయినా డిప్యూటీ సీఎం ఢిల్లీకి వెళ్లి చర్చించి రావడం గురించి షిండే నొచ్చుకున్నారు! అయితే అప్పుడు అలా నొచ్చుకున్నా పెద్ద మార్పేం కనిపించలేదు. గత్యంతరం లేక బీజేపీతోనే షిండే ఎన్నికలకు వెళ్లారు. మరి ఇప్పుడు ఆయన కొత్తగా చేయగలిగింది ఏమీ లేదనే చెప్పాలి. ఐతే, షిండే డిప్యూటీ సీఎం తీసుకోకపోవడమే మంచిదని. కావాలంటే కేంద్ర మంత్రి పదవి, లేదా ఈ కూటమి కన్వీనర్ వంటి పదవి తీసుకుంటే మంచిదని అనేది ఆయన సన్నిహితుల సలహా. అయితే ఏ హోదాలో ఉన్నా, షిండే కు పెద్దగా ప్రాధాన్యత ఉండదనేది మాత్రం నిజం. బీజేపీ తన అవసరార్థమే షిండేకు సీఎం సీటు ఇచ్చింది. అయినా ఇప్పుడు ప్రతీకారం అయితే గట్టిగానే ఉండొచ్చు. బీజేపీ కోరిక మేరకే షిండే శివసేనను చీల్చు కొచ్చారు. బీజేపీతోనే కలిసి



సాగుతున్నారు. అయినా షిండేకు చుక్కలు కనిపించడం ఖాయం. పైగా ఇలాంటివి బీజేపీకీ అలవాటైనవే. కాబట్టి తన వద్ద 57 మంది ఎమ్మెల్యేలు ఉన్నారని షిండే మురిసిపోవాల్సిందేమీ లేదు! వారిలోంచి మరో షిండేను పుట్టించాల్సిన అవసరం కూడా ఇప్పుడు బీజేపీ లేదు. గంప గుత్తగా శివసేనను బీజేపీ లో విలీనం చేసేసుకున్నా అరిచి గగ్గోలు పెట్టే నాథుడు లేదు! బీజేపీ అనుకుంటే.. ఈ విలీనం రోజుల వ్యవధిలో పూర్తవుతుంది. షిండే ఒక్కడూ అప్పుడు గగ్గోలు పెట్టినా పట్టించుకునే వారు ఉండరు. అప్పుడు ఉద్ధవ్ కు నువ్వు నామాలు పెడితే, ఇప్పుడు నీకు బీజేపీ నామాలు పెట్టిందనే మాటే సర్వత్రా వినిపిస్తుంది.ఇక అజిత్ పవార్ సంగతి సరే సరి. ఆయనకు పెద్దగా ఆశలు లేవు. కేసులు, ఇబ్బందులు లేకపోతే చాలు. మంత్రి పదవి, డిప్యూటీ సీఎం.. హోదాల గురించి పట్టించుకునే పరిస్థితి ఉండదు గతంలో తాము తీవ్ర అవినీతి పరుడుగా చెప్పిన అజిత్ కు బీజేపీ ఎప్పుడో మంచివాడనే సర్టిఫికేట్ ఇచ్చింది. కాబట్టి.. బీజేపీ ప్రాపకంలో అజిత్ బ్యాలెన్స్ రాజకీయ జీవితం కొనసాగవచ్చు! అది ఆయన అదృష్టం. కానీ, అజిత్ ను బీజేపీ వదిలించుకోవాలనే డిమాండ్ కమలం పార్టీలోని ఒక వర్గం నుంచి వినిపిస్తూ ఉంది. అవసరానికి తీసుకున్నారు సరే, ఇప్పుడు అతడి అవసరం లేదని, ఇక శంకరగిరి మాన్యాలు పట్టించాలని ఈ వర్గం వాదిస్తూ ఉంది. కాబట్టి.. అజిత్ వీలైనంతా సాగిలా పడటమే మిగలవచ్చు! ఏదేమైనా, మహారాష్ట్ర రాజకీయాల్లో షిండే, అజిత్ పేర్లు ఇక వీలైనంత తక్కువగా, వీలైనంత చిన్నగా వినిపిస్తాయి. వచ్చే ఎన్నికల నాటికి వీరిని రాజకీయ చిత్రం నుంచి వీరి ప్రాధాన్యత తగ్గుతుంది. అసలు వీరొకరు ఉన్నారనే విషయాన్ని ప్రజలు, పరిశీలకులు కూడా పట్టించుకోని పరిస్థితి రావచ్చు.

# మహబూబ్‌నగర్ జిల్లాలో పోలీస్ యాక్ట్

## ఈనెల 30 వరకు అమలు

## జిల్లా ఎస్పీ డీ. జానకి వెల్లడి

**మహబూబ్‌నగర్,నవంబర్ 2తెలుగు వెలుగు:**

మహబూబ్‌నగర్ జిల్లాలో పోలీసులు ఆంక్షలు విధించింది. శాంతి భద్రతల దృష్ట్యా జిల్లా అంతటా పోలీస్ యాక్ట్ 30ని అమలు చేస్తున్నారు. సోమవారం (డిసెంబర్ 2) నుంచి జనవరి 1 వరకు జిల్లా అంత అమలులో ఉండనున్నాయి. ఈ మేరకు జిల్లా ఎస్పీ డీ. జానకి వెల్లడించారు. ముందస్తు అనుమతి లేకుండా జిల్లాలో ఎలాంటి బహిరంగ సమావేశాలు కానీ, ఊరేగింపులు, ధర్నాలు జరుపకూడదని తెలిపారు. నిషేధిత ఆయుధాలైన కత్తులు, చాకులు, కర్రలు, తుపాకులు, పేలుడు పదార్థాలు, నేరాలకు పురిగొల్పే ఎలాంటి ఆయుధాలను వాడకూడదని చెప్పారు. భారీగా జనసమూహాన్ని పోగుచేసే సమావేశాలు, లౌడ్ స్పీకర్లు, డీజేలపై కూడా నిషేధం ఉంటుందన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిని చట్టప్రకారం శిక్షిస్తామని తెలిపారు. స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం, ప్రజాపాలన అంటూ గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ.. ఇప్పుడు తెలంగాణను నిర్బంధంలోకి నెడుతున్నది. అధికారంలోకి రాగానే ప్రజాభవన్ వద్ద కంచెలు కూల్చి, ఇకపై ఆంక్షలు ఉండవంటూ హడావుడి చేసిన ప్రభుత్వం.. తాజాగా తన అసలు రంగును బయటపెట్టింది. తమ అసమర్థ పాలనను, వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు పోలీసులను నమ్ముకుంటున్నది. రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ యాక్ట్‌ను అమలు చేసే దిశగా అడుగులు వేస్తున్నది. అసంబద్ధ నిర్ణయాలతో రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజల సంతోషాలను మింగేసిన కాంగ్రెస్.. ఇప్పుడు ప్రశ్నించే హక్కును కాలరాసేందుకు సిద్ధమైంది. ఇప్పటికే హైదరాబాద్‌లో 144 సెక్షన్ అమలు చేయగా, జిల్లాల్లోనూ పోలీస్ యాక్ట్‌ను విధిస్తున్నది. సంగారెడ్డి జిల్లాలో నవంబర్ మొత్తం పోలీస్ యాక్ట్ అమలు చేశారు. కామారెడ్డి జిల్లాలో గత నెల 7 వరకు పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నది.



కాంగ్రెస్ ప్రభు త్వం ఇప్పటివరకు అధికారికంగా 13 జిల్లాల్లో పోలీస్ యాక్ట్‌ను అమలు చేయగా, అనధికారికంగా 20కి పైగా జిల్లాల్లో పోలీస్ యాక్ట్ నిబంధనలను అమలు చేస్తున్నారన్న అనుమానాలు ఉన్నాయి.

Editor: Gunnala Anil Reddy Address: Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy (Dist) Telangana
Cell: 9705043131, 9948462690